www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
14.01.2024
సంపుటి:2 సంచిక:86

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు



HAPPY BHOGI
భోగి శుభాకాంక్షలు



# సంక్రాంతి సంబరాలకు.. పల్లె పిలుస్తోంది!

- ఊర్ల బాట పట్టిన గ్రేటర్ హైదరాబాద్ జనం..
- తెలంగాణ, ఆంధ్రాకు వేలాది వెహికల్స్‌క్యూ
- ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణికుల పడిగాపులు
- విజయవాడ హైవేపై ఎక్కడి వెహికల్స్‌అక్కడే
- పంతంగి, కొర్లపహాడ్ టోల్‌గేట్ల వద్ద ఫుల్‌రష్

> పల్లె పిలుస్తోంది. సంక్రాంతి రమ్మంటోంది. దీంతో పట్నం పల్లెబాట పట్టింది. గ్రేటర్ హైదరాబాద్‌ను ఖాళీ చేసి సొంతూర్లకు ప్రజలు క్యూకట్టారు. కుటుంబ సభ్యులతో కలిసి మూడు రోజుల పండుగను అట్టహాసంగా జరుపుకునేందుకు పుట్టిన ఊళ్లకు పయనమవుతున్నారు. దీంతో బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, టోల్‌గేట్లు ప్రయాణికుల రద్దీ, వెహికల్స్‌జామ్స్‌తో కిటకిటలాడుతున్నాయి. ఒకవైపు సొంత వాహనాలున్న వారు, మరోవైపు ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో ఆంధ్ర ప్రాంతాలకు వెళ్లే వారి సంఖ్య అధికంగా ఉంది. హైద్రాబాద్-– విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న పంతంగి టోల్ ప్లాజా, కొర్లపహాడ్ టోల్ గేట్ వద్ద పెద్ద ఎత్తున వాహనాల రద్దీ ఏర్పడింది. టోట్ గేట్ వద్ద వాహనాలు జామ్ కాకుండా ఉండేందుకు గాను టోల్ గేట్ సిబ్బంది తమ వంతు ప్రయత్నాలు చేసిన ఫలితం కన్పించలేదు.

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
ముఖ్యంగా టోల్‌ప్లాజాల దగ్గర ఒకేసారి వేల వాహనాలు ఆగడంతో ట్రాఫిక్ జామ్ అవుతోంది. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలతో చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ బాగా పెరిగింది. టోల్‌ప్లాజా దగ్గర మొత్తం 16 టోల్ బూత్‌లు ఉండగా, టోల్‌ప్లాజా సిబ్బంది విజయవాడ వైపు 12 గేట్లను తెరిచారు. ఫాస్ట్ టాగ్ దగ్గర ఏదైనా ఇబ్బందులు జరిగితే స్పీడ్‌గా వెహికల్స్ పోవడానికి వీలుగా హ్యాండ్ లీడర్ సౌకర్యం అందుబాటులో ఉంచారు.
ఇక రామోజీ ఫిల్మ్ సిటీ దగ్గర వేలాది వాహనాలు బారులు తీరి ఆగిపోయాయి. చౌటుప్పల్ దగ్గర వేలాది వాహనాలతో భారీగా ట్రాఫిక్ జామ్ అయి టోల్‌ప్లాజా సిబ్బంది తిప్పలు పడుతున్నారు. ఎంజీబీఎస్, జేబీఎస్‌లలో ప్రయాణికుల రద్దీ చెప్పతరం కాదు అంటూ ప్రయాణికులు వాపోతున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అయితే సంక్రాంతి రష్ నెక్స్ట్ లెవెల్‌లో ఉంది. ఇక విజయవాడ హైవేపే వాహనాలు భారీగా నిలిచిపోయాయి. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు చాలా నెమ్మదిగా వాహనాలు ముందుకుసాగాయి. ముఖ్యంగా టోల్‌గేట్స్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఎల్బీనగర్ నుంచి పంతంగి వరకు

..మిగతా 2 లో



# కొత్త మార్పుకు నాంది పలకాలి

- తెలంగాణలో అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలి
- సంక్రాంతి శుభాకాంక్షలు సీఎం రేవంత్ రెడ్డి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుడి కొత్త ప్రయాణం కొత్త మార్పుకు నాంది పలకాలని, రాష్ట్రమంతటా సంక్షేమంతో పాటు అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలన్నారు. భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలు.. అందరూ ఆనందంగా జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. తెలంగాణలో మొదలైన ప్రజా పాలనలో స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబురాలు జరుపుకోవాలని అన్నారు. సకల జన హితానికి, ప్రగతి పథానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు.

# హైకమాండ్‌ఆదేశిస్తే నాగర్‌కర్నూల్‌నుంచి పోటీ చేస్తా

- మరాజ్యం రావాలని పిలుపునిచ్చిందే కాంగ్రెస్‌పార్టీ
- 'రఘుపతి రాఘవ రాజారాం.. పతీత పావన సీతారాం'
- ఈ నెల 22న ప్రతి ఇంట్లో పాడుకోవాలని పిలుపు
- కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నేత మల్లు రవి



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
వైఎస్ మరణానికి సోనియా గాంధీ కారణమని ఆరోపించిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం నారాయణస్వామిపై ఎఫ్ఐఆర్ నమోదైందని కాంగ్రెస్ పార్టీ నేత మల్లు రవి తెలిపారు. సోనియా గాంధీపై అసత్య ఆరోపణలు చేసినందుకు నారాయణస్వామిపై గురువారం తాను బేగంబజార్ పీఎస్‌లో కంప్లైంట్‌చేసినట్లు గుర్తుచేశారు. తన కంప్లైంట్ మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు శనివారం పోలీసులు తనకు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించారు. సోనియా గాంధీపై నిరాధార

..మిగతా 2 లో



# టీడీపీ, జనసేన తొలి జాబితా సిద్ధం ?

- సంక్రాంతికి విడుదల
- సామాజిక సమీకరణాలే కీలకం
- ఉమ్మడి అభ్యర్థుల ప్రకటన

**విశాలభారతి,ఆంధ్ర ప్రదేశ్:**ఏపీలో ఎన్నికల రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. సీఎం జగన్ వైసీపీ అభ్యర్థుల కసరత్తు తుది దశకు చేరింది. గెలుపే ప్రామాణికంగా, సామాజిక సమీకరణాలే కీలకంగా జగన్ అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. జగన్ ఓటమి లక్ష్యంగా పొత్తుతో బరిలోకి దిగుతున్న టీడీపీ, జనసేన తొలి జాబితా విడుదలకు నిర్ణయించాయి. బీజేపీతో పొత్తు పైన స్పష్టత రాకపోయినా.. వైసీపీ నుంచి ఎన్నికల అడుగులు వేగంగా పడుతున్న వేళ తాము ముందుకు వెళ్లాలని డిసైడ్ అయ్యాయి. ఉమ్మడి అభ్యర్థుల ప్రకటన : వైసీపీలో అభ్యర్థుల ఖరారు అవుతున్న వేళ తాము వేగంగా స్పందించాలని చంద్రబాబు, పవన్ నిర్ణయించారు. రెండు పార్టీల మధ్య సీట్ల ఒప్పందం పైన సూత్రప్రాయంగా నిర్ణయానికి వచ్చారు. జనసేనకు

..మిగతా 2 లో

# ఇండియా కూటమికి చైర్మన్ గా.. మల్లికార్జున ఖర్గే ఏకగ్రీవం

- పోటీ నుంచి తప్పుకున్న బిహార్ సీఎం నితీశ్ కుమార్
- అఖిలేశ్, దీదీ, ఉద్దవ్ ఠాక్రేతో చర్చించాకే ఫైనల్
- వర్చువల్ మీటింగ్‌లో మెజారిటీ నేతల ఏకాభిప్రాయం
- సమావేశంలో పాల్గొన్న 14 పార్టీల ముఖ్య నాయకులు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**
కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 'ఐఎన్డీఐఏ'( ఇండియా) కూటమి ప్రధాని అభ్యర్థిగా ఎన్నికయ్యే అవకాశాలు కనిపిస్తున్నారు. శనివారం ప్రతిపక్ష పార్టీల ఇండియా కూటమి వర్చువల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గేను కూటమి చైర్మన్‌గా నియమించారు. బీహార్ సీఎం, జేడీయూ జాతీయ అధ్యక్షుడు నితీష్‌కుమార్‌కు కూటమి సమన్వయకర్త

..మిగతా 2 లో






# యాదగిరీశుడికి టిఎన్‌ఆర్ కాటేజ్‌లు

**విశాల భారతి, హైదరాబాద్ :**
నగరానికి చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ టీఎన్‌ఆర్ గ్రూప్ యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి వసతి గృహాలను విరాళంగా అందించింది. సకల సౌకర్యాలతో నిర్మించిన అధునాతన కాటేజీలను శనివారం ఆలయ అధికారులకు టిఎన్‌ఆర్ నిర్మాణ సంస్థ చైర్మన్ టి నరసింహారావు కుటుంబ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా టిఎన్‌ఆర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి తమ సంస్థ తరఫున కాటేజీలు నిర్మించడం తమకు దక్కిన అరుదైన గౌరవం అన్నారు. యాదగిరి శుడి చెంతకు వచ్చే భక్తులకు ఈ కాటేజీలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. తమ సంస్థ తరఫున



ఈ కాటేజీలను ప్రతిష్టాత్మకంగా నిర్మించినట్లు పేర్కొన్నారు. కాగా ఆలయ అభివృద్ధికి ముందుకు వచ్చిన టిఎన్‌ఆర్ గ్రూపుకు ఆలయ అధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఢిల్లీ టు దావోస్.. వయా మణిపూర్

> తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదిరోజుల పాటు బిజీ బిజీగా ఉండనున్నారు. ఢిల్లీ వెళ్లిన అనంతరం పార్టీ సమావేశంలో పాల్గొని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే తదితరులతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో భేటీ కానున్నారు. ఆ తర్వాత రాహుల్ గాంధీ ఆదివారం ఉదయం మణిపూర్ వెళ్లి భారత్ జోడో న్యాయ్ యాత్ర ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఢిల్లీకి చేరుకుని అక్కడి నుంచి నేరుగా స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొంటారు. నాలుగైదు రోజులు అక్కడే ఉండి మరో మూడు రోజులు లండన్‌లో పర్యటించనున్నారు.

- పది రోజులు సీఎం రేవంత్ ఫుల్‌బిజీ
- 15 నుంచి 16 వరకు విదేశీ పర్యటన
- జనవరి 23న మళ్లీ హైదరాబాద్‌కు..
- రాష్ట్రంలో మరో న్యూ ఇండస్ట్రియల్ కారిడార్
- కేంద్రానికి సీఎం రేవంత్‌రెడ్డి రిక్వెస్ట్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
ప్రపంచ ఆర్థిక వేదిక ప్రతి సంవత్సరం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతుంది. వివిధ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో పారిశ్రామికవేత్తలు, బహుళజాతి కంపెనీల అధినేతలు, పెట్టుబడిదారులు హాజరవుతున్నారు. ముకేశ్ అంబానీ, ఆనంద్ మహీంద్రా, కుమారమంగళం బిర్లా, గౌతమ్ అదానీ వంటి పారిశ్రామికవేత్తలు ఈ సదస్సుకు భారత్ నుంచి క్రమం తప్పకుండా హాజరవుతారు. ఈ సదస్సులో కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొంటారు.
తమ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ఏడాది దావోస్ సదస్సుకు రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ నెల 15 నుంచి 18 వరకు

..మిగతా 2 లో

# సంక్రాంతి సంబరాలకు..
# పల్లె పిలుస్తోంది!

మొదటిపేజీ తరువాయి

55 కిలోమీటర్లు ఉంటుంది. సాధారణ రోజుల్లో ఈ ప్రయాణానికి గంట సమయం పడుతుంది. అయితే ప్రస్తుతం ఏకంగా 3 గంటలు పడుతుంది. ఏకంగా 65 వేలకుపైగా వాహనాలు విజయవాడ హైవేపై ప్రయాణిస్తున్నాయి.

**25 నుంచి 30 వేల వాహనాలు**

ఓవైపు నగరం ఖాళీ అవుతుంటే..పండక్కి గ్రామాలకు వెళ్లేవారితో టోల్ ప్లాజాల వద్ద వాహనాలు బారులు తీరుతున్నాయి. హైదరాబాద్- విజయవాడ జాతీయరహదారిపై అర్ధరాత్రి వరకు వాహనాల జాతర నెలకొంది. ఖమ్మం, భద్రాది, నల్గొండ, గుంటూరు, ప్రకాశం, విజయవాడ, విజయనగరం, శ్రీకాకుళం వైపు వేళ్లే వాహనాలతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. శనివారం నాడు కూడా భారీగా వాహనాల రాక ఉమ్మడి నల్గొండ జిల్లాలోని చిట్యాలలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది. మహాత్మాగాంధీ, జేబీఎస్ బస్టాండ్ ల నుంచి ప్రయాణికుల రద్దీ కూడా పెరిగింది. ఉప్పల్, ఎల్బీనగర్, బీహెచ్ఈఎల్, కూకట్ పల్లి రీజియన్లలో ప్రైవేట్ బస్సులు కూడా విజయవాడకు క్యూ కట్టాయి. ఆదివారం కూడా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పంతంగి టోల్‌గేట్ వద్ద వాహనాల రద్దీ పెరిగింది. సాధారణంగా ఈ జాతీయ రహదారిలో 10 వేల వాహనాలు ప్రయాణిస్తున్నాయి. అయితే పండుగ రద్దీని పురస్కరించుకొని ఇవాళ సుమారు 25 నుంచి 30 వేల వాహనాలు ప్రయాణిస్తున్నాయని అధికారిక వర్గాల సమాచారం.

**కరోనా ప్రోటోకాల్ పాటించాలి**

మరో వైపు సంక్రాంతి పర్వదినం పూర్తయిన తర్వాత తిరిగి హైద్రాబాద్ కు పెద్ద ఎత్తున వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉంది. సొంత గ్రామాలకు వెళ్లేందుకు గాను రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలో ప్రయాణీకులు క్యూ కట్టారు. అయితే, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలో కరోనా జాగ్రత్తలు కనిపించలేదు. ప్రయాణాలు చేసే సమయంలో ప్రతి ఒక్కరూ కూడా కరోనా ప్రోటోకాల్ ను పాటించాలని వైద్య శాఖాధికారులు కోరుతున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా పట్టణ ప్రాంతాల నుండి పల్లెలకు జనం ఎక్కువగా వెళ్తారు. అయితే ఎక్కడికి వెళ్లినా కూడా కరోనా ప్రోటోకాల్స్ ను పాటించాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులు సూచిస్తున్నారు. కరోనా వ్యాప్తి చెందకుండా ఉండాలంటే మాస్క్ ధరించడంతో పాటు తరచుగా చేతులను శుభ్రం చేసుకోవాలని సూచిస్తున్నారు.

# ఆటో డ్రైవర్లకు పరిహారం ఇవ్వాల్సిందే..

- ఓ వర్గానికి మేలు చేసేందుకు డమరో వర్గం ఉసురు తీస్తారా?
- ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయారు
- మాజీ మంత్రి హరీశ్ రావు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మంచి కార్యక్రమమే కానీ.. అదే సమయంలో ఆటో కార్మికుల కష్టాలు కూడా ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని అన్నారు హరీష్ రావు. ఒకరికి మంచి చేయాలనే ఉద్దేశంతో మరొకరి కడుపు కొట్టకూడదన్నారాయన. ప్రభుత్వం ఓ వర్గానికి మంచి చేయాలని, మరో వర్గం ఉసురుపోసుకుందని విమర్శించారు హరీష్. ప్రస్తుతం తెలంగాణలో ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయారని, రాష్ట్రంలోని 6 లక్షల మంది ఆటో డ్రైవర్లను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ తరపున పోరాటం చేస్తామని చెప్పారు హరీష్ రావు.

**అసెంబ్లీలో పోరాటం..**

ఆటో డ్రైవర్లకోసం అవసరమైతే అసెంబ్లీలో సైతం పోరాటం చేస్తామన్నారు హరీష్ రావు. వారి సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేట డిగ్రీ కాలేజీ గ్రౌండ్స్ లో ఆటో డ్రైవర్ల ఆటల పోటీలను హరీష్ రావు ప్రారంభించారు. ఆటో కార్మికులు సొసైటీ ఏర్పాటు చేసుకోవడం రాష్ట్రానికే ఆదర్శమన్నారు. 1480 మంది ఆటో డ్రైవర్లు సొసైటీలో సభ్యులుగా ఉన్నారని చెప్పారు. సిద్దిపేటకు ఆటో డ్రైవర్లు బ్రాండ్ అంబాసిడర్లు అని కొనియాడారు. పట్టణానికి వచ్చే అతిథులను గౌరవమర్యాదలతో గమ్య స్థానాలకు చేరవేర్చేది వారేనన్నారు. అలాంటి వారిని ప్రభుత్వం ఇప్పుడు రోడ్డునపడేసిందని విమర్శించారు హరీష్ రావు.

**నెలకు రూ.15వేలు..**

ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత రవాణా పథకంతో ఆటో డ్రైవర్ల పొట్టకొట్టినందుకు పరిహారంగా.. వారికి నెలకు రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు హరీష్ రావు. అది వారికి జీవన భృతిగా ఉపయోగపడుతుందన్నారు. రోడ్డున పడేసిన ప్రభుత్వమే వారిని ఆదుకోవాలన్నారు. ఆటో డ్రైవర్ల భృతికోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని చెప్పారు. వారి తరపున పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు హరీష్ రావు.



# ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

**విశాలభారతి, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖరరావు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమన్నారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలన్నారు.

# ఇండియా కూటమికి చైర్మన్ గా..
# మల్లికార్జున ఖర్గే ఏకగ్రీవం

మొదటిపేజీ తరువాయి

పదవిని ఆఫర్ చేయగా దానిని తిరస్కరించారు. కోఆర్డినేటర్ పదవి ప్రతిపాదనపై నితీశ్‌కుమార్ మాట్లాడుతూ.. నాకు ఏ పదవిపైనా కోరిక లేదన్నారు. నితీశ్ నిరాకరించడంతో అతని పార్టీ.. బంతిని కాంగ్రెస్ కోర్టులో విసిరింది.

ఈ సమావేశంలో సీట్ల పంపకంలో ఎదురవుతున్న సవాళ్లను కూడా చర్చించారు. అయితే దీనికి సంబంధించి ఏకాభిప్రాయం కుదిరిందా లేదా అనేది ఇంకా వెల్లడించలేదు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు తేజస్వీ యాదవ్, ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు పలువురు నేతలు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. అయితే ఈ సమావేశానికి టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, ఉద్ధవ్ ఠాక్రే, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్‌యాదవ్‌లు హాజరు కాలేదు.

జేడీయూ కన్వీనర్ పదవిపై నితీశ్‌కుమార్‌ను చూడాలని కొందరు నాయకులు భావించారు. దీనిని తృణమూల్ కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. కొద్దిరోజుల కింద చేసిన ప్రయత్నం ఫలించకపోవడంతో వర్చువల్ మీటింగ్ నిర్వహించడం ఇది రెండోసారి. పశ్చిమ బెంగాల్ సీఎం కొన్ని ముందస్తు షెడ్యూల్ కార్యక్రమాలతో బిజీగా ఉన్నందున, ఆమె దీనికి హాజరు కాలేరని అన్నారు. గతంలో మమతా బెనర్జీ ప్రధానమంత్రి పదవికి 'ఖర్గే' పేరును ప్రతిపాదించారు. ఆయన ప్రతిపాదనకు ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మద్దతు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణపై ఖర్గే కేంద్రానికి లేఖ రాయాలి

**ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్**



**విశాలభారతి, హైదరాబాద్:** ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నామంటూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్రానికి లేఖ రాయాలని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు. ఇవాళ హైదరాబాద్లో మాట్లాడిన ఆయన, ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో ఈ నెల 17న తీర్పు వెలువడనున్న తరుణంలో కాంగ్రెస్ స్పష్టమైన అభిప్రాయం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే దేశంలోని ప్రధాన పార్టీలు, రాష్ట్ర ప్రభుత్వాలు తమ అభిప్రాయాలు వ్యక్తం చేసినా, కాంగ్రెస్ మాత్రం స్పష్టత ఇవ్వలేదని మందకృష్ణ మాదిగ తెలిపారు. ఎన్నికల ముందు ఎస్సీ డిక్లరేషన్ ప్రకటించిన హస్తం పార్టీ, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కడియం శ్రీహరి రాజీనామాతో ఖాళీ అయిన స్థానాన్ని ఎస్సీలకే ఇవ్వాలన్నారు. రాష్ట్ర మంత్రి వర్గంలో సామాజిక సమతుల్యం కొరవడిందన్న ఆయన, త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



# సమ్మె లేదు వెనక్కి తగ్గిన 108, 104 వాహనాల ఉద్యోగులు

**సమస్యలను పరిష్కరిస్తామన్న మంత్రి రజని**

**విశాలభారతి, ఆంధ్ర ప్రదేశ్:** ప్రభుత్వ ఉద్యోగులందరికీ తగిన గుర్తింపు, గౌరవం దక్కేలా వైసీపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. పలు సమస్యల పరిష్కారం కోరుతూ 104 , 108 వాహనాల ఉద్యోగులు తాజాగా సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈ నెల 22 నుంచి సమ్మె నిర్వహించాలని ఉద్యోగులు నిర్ణయం తీసుకోవడంతో ఆయా ఉద్యోగ సంఘాల నాయకులతో మంత్రి విడదల రజిని చర్చలు జరిపారు. గుంటూరు కొరిటెపాడు రోడ్డు చంద్రమౌళి నగర్‌లోని తన కార్యాలయంలో మంత్రి విడదల రజిని ఉద్యోగులతో శనివారం ఈ చర్చలు నిర్వహించారు. ప్రజలకు ఎలా రాజీ లేకుండా సేవచేస్తున్నామో, అలానే ఉద్యోగులకు కూడా ఏ సమస్యలు రానీకుండా పనిచేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి సానుకూలంగా స్పందించారని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారని ఉద్యోగ సంఘాల నాయకులు సమావేశం అనంతరం తెలిపారు. సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నామన్నారు. మంత్రిని కలిసిన వారిలో 108 ఉద్యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బి.కిరణ్‌కుమార్, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్. మహేష్, సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.శ్రీనివాసరావు, 104 ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వి.ఫణికుమార్, ఉపాధ్యక్షుడు రాంబాబు, అరబిందో సంస్థ నుంచి ప్రాజెక్టు మేనేజర్ ఎంవీ సత్యనారాయణ, జోనల్ మేనేజర్ రాకేష్ పాల్గొన్నారు.

# టీడీపీ, జనసేన తొలి జాబితా సిద్ధం ?

మొదటిపేజీ తరువాయి

2025 సీట్లు ఇస్తామని టీడీపీ ప్రతిపాదించగా, 40 సీట్ల వరకు దక్కించుకోవాలని పవన్ ప్రయత్నిస్తున్నారు. ముందుగా రెండు పార్టీల నుంచి సీట్లు ఖాయమైన అభ్యర్థులతో సంక్రాంతి రోజున తొలి జాబితా విడుదల చేయాలని చంద్రబాబు, పవన్ నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. అందులో భాగంగా.. ఇప్పటికే సిట్టింగ్ లకు తిరిగి సీట్లు ఖాయమని చంద్రబాబు హామీ ఇచ్చారు. అటు జనసేన నుంచి సీనియర్లకు తొలి జాబితాలో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మరోసారి మార్పు అవసరం లేని నియోజకవర్గాల అభ్యర్థులను తొలి జాబితాలో ప్రకటించేందుకు సిద్ధమయ్యారు.

తొలి జాబితా సిద్ధం : తొలి జాబితాతో కుప్పం చంద్రబాబు, మంగళగిరి లోకేశ్, టెక్కలి అచ్చెన్నాయుడు, కనిగిరికి ఉగ్ర నరసింహారెడ్డి, తిరువూరుకు శ్యావల దేవదత్, ఆచంటకు పితాని సత్యనారాయణ, ఆళ్లగడ్డకు భూమా అఖిలప్రియ, బొబ్బిలికి బేబి నాయన, తునికి యనమల దివ్య, వెంకటగిరిలో కురుగుండ్ల రామకృష్ణ, గుడివాడ వెనిగళ్ల రాము, గంగాధర నెల్లూరుకు డాక్టర్ థామస్ పేర్లు ఇప్పటికే ఖరారయ్యాయి.కమలాపురం పుత్తా నరసింహారెడ్డి, అరకు దన్ను దొర, మండపేట వేగుళ్ల జోగేశ్వరరావు, పీలేరు నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి, ఉరవకొండ పయ్యావుల కేశవ్, కోవూరు పోలంరెడ్డి దినేశ్ రెడ్డి, పత్తికొండ కేఈ శ్యాంబాబు, గోపాలపురం మద్దిపాటి వెంకటరాజు, పొన్నూరు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, మాడుగుల పీవీజీ కుమార్, ఉంగుటూరు గన్ని వీరాంజనేయులు పేర్లు తొలి జాబితాలో ఉండే అవకాశం ఉంది.

**ఎవరెక్కడ :** ఇక, జనసేన నుంచి 10 మంది వరకు తొలి జాబితాలో ప్రకటించే ఛాన్స్ కనిపిస్తోంది. పవన్ కల్యాణ్ భీమవరం నుంచి పోటీ చేయటం ఖాయమని చెబుతున్నారు. తెనాలి నాదెండ్ల మనోహర్, తణుకు విడవడ రామచంద్రరావు, తాడేపల్లిగూడెం బొల్లి శెట్టి శ్రీనివాస్ , నరసాపురం బొమ్మిడి నాయకర్, కాకినాడ రూరల్ పంతం నానాజీ , పిఠాపురం ఉదయ శ్రీనివాస్. రామచంద్రాపురం చిక్కం దొరబాబు, గజపతిపురం పడాల అరుణ , గాజువాక సుందరపు సతీష్, భీమిలి పంచకర్ల సందీప్ లేదా పెందుర్తి పంచకర్ల రమేష్ బాబు, ఎలమంచిలి సుందరపు విజయ్ కుమార్, ముమ్మిడివరం పీతాని బాలకృష్ణ పేర్లు ఖరారయినట్లు విశ్వసనీయ సమాచారం. చివరి నిమిషంలో మార్పులు చేర్పులు జరిగితే మినహా ఈ జాబితాను ఇరు పార్టీల అధ్యక్షులు ప్రకటించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.



# ఏపీ డిప్యూటీ సీఎంపై తెలంగాణలో కేసు

- కాంగ్రెస్ ను టార్గెట్ చేసిన వైసీపీ
- వైఎస్ మరణం వివాదంలోకి సోనియాను లాగిన వైసీపీ
- కేసు పెట్టిన కాంగ్రెస్ లీడర్లు
- వైసీపీ వర్సెస్ కాంగ్రెస్ ఫైట్

విశాల భారతి, స్టేట్ బ్యూరో,

ఇన్నాళ్లూ ఏపీ రాజకీయం టీడీపీ ప్లస్ జనసేన వర్సెస్ వైసీపీ అన్నట్టుగా ఉండేది. ఇప్పుడు కాంగ్రెస్ కూడా మధ్యలో ఎంట్రీ ఇచ్చింది. ఇన్నాళ్లూ ఏపీలో స్తబ్దుగా ఉన్న కాంగ్రెస్ నేతలు ఇప్పుడిప్పుడే గొంతు సవరించుకుంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో వారి వాయిస్ పెరిగింది, షర్మిల ఎంట్రీతో ఆ ఉత్సాహం మరింత ఎక్కువైంది. అదే సమయంలో వైసీపీకి కూడా కాంగ్రెస్ ని టార్గెట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందుకే వైఎస్ఆర్ మరణం మరోసారి తెరపైకి వచ్చింది. ఆయన మరణానికి, అప్పటి ప్రమాదానికి కారణం సోనియా గాంధీ, చంద్రబాబేనంటూ ఏపీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి కొన్నిరోజుల క్రితం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ నేతలు బేగంబజార్ పోలీస్ స్టేషన్లో అప్పట్లోనే ఫిర్యాదు చేశారు. అయితే ఈరోజు కేసు రిజిస్టర్ అయినట్టు అధికారిక ప్రకటన వెలువడింది.


**వైసీపీ వ్యూహం ఏంటి..?**

ఏపీకి కాంగ్రెస్ చేసిన ద్రోహం అందరికీ తెలిసిందే. కేవలం ఆ పాపాన్ని మాత్రమే వైసీపీ నేతలు ప్రస్తావించి ఉంటే బాగుండేదేమో. వైఎస్ఆర్ మరణంపై అనుమానాలున్నాయంటూ పాతపాట పాడటం మాత్రం ఇప్పుడు వింతగా తోస్తోంది. రిలయన్స్ షాపులపై అప్పుడు దాడి చేసి, ఆ తర్వాత అదే రిలయన్స్ నమ్మినబంటుకి వైసీపీ తరపున రాజ్యసభ సీటు ఇవ్వడాన్ని జనం మరచిపోలేదు. రాజకీయాల్లో వ్యాపారాలు కామన్ అని అనుకున్నా.. ఇప్పుడు మళ్లీ వైఎస్ఆర్ మరణంపై అనుమానాలు అంటూ వైసీపీ నేతలు పాత పల్లవి అందుకోవడం మాత్రం వింతగా తోస్తోంది. అక్కడితో ఆగకుండా సోనియా గాంధీ, వైఎస్ఆర్ ని చంపించేశారంటూ డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న నాయకుడు ఆరోపణలు చేయడంతో వ్యవహారం రచ్చకెక్కింది. ఈసారి తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఓ అడుగు ముందుకేశారు. ఏపీ డిప్యూటీ సీఎంపై అక్కడ ఫిర్యాదు చేశారు. అక్కడ అధికారం కాంగ్రెస్ దే కాబట్టి పోలీస్ కేసు రిజిస్టర్ అయిపోయింది. ఇప్పుడేం జరుగుతుంది..? అనేది ఆసక్తికరం.

ఏపీ డిప్యూటీ సీఎంపై తెలంగాణలో కేసు అనే అంశం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నారాయణ స్వామి సీరియస్ గానే ఆ వ్యాఖ్యలు చేశారా..? వాటికి ఆయన కట్టుబడి ఉన్నారా..? కేవలం జనసామాన్యంలో ఉన్న మాటల్నే ప్రస్తావించారా, లేక ఆయన వద్ద ఆధారాలేవైనా ఉన్నాయా అనేది ఇప్పుడు చర్చనీయాంశమైంది. నారాయణ స్వామి వ్యాఖ్యల్ని వైసీపీలో ఎంతమంది గట్టిగా సమర్థిస్తారో వేచి చూడాలి.

# సీఐడీ ఆఫీసుకు చంద్రబాబు

**బ్యారికేడ్లు తోసుకుని వచ్చిన అభిమానులు**




**విశాలభారతి, ఆంధ్ర ప్రదేశ్:** టీడీపీ అధినేత చంద్రబాబు కాసేపటి క్రితం విజయవాడలోని సీఐడీ కార్యాలయానికి వచ్చారు. ఉచిత ఇసుక, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, మద్యం కేసుల్లో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కోర్టు ఆదేశాల మేరకు ఆయన సీఐడీ కార్యాలయంలో ఉచిత ఇసుక కేసులో పూచీకత్తును సమర్పించారు. దర్యాప్తు అధికారులకు పూచీకత్తు, బాండ్ సమర్పించారు. చంద్రబాబు రాక సందర్భంగా సీఐడీ కార్యాలయం వద్ద పోలీసులు బ్యారికేడ్లను ఏర్పాటు చేశారు. అయితే అక్కడకు భారీగా చేరుకున్న టీడీపీ అభిమానులు బ్యారికేడ్లను తోసుకుని ముందుకు వచ్చారు. చంద్రబాబుపై ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టిందని నినాదాలు చేశారు.

# మా బాబు పెళ్లికి రండి
# చంద్రబాబుకు షర్మిల ఆహ్వానం

**ఈ నెల 18న నిశ్చితార్థం, ఫిబ్రవరి 17న పెళ్లి**



**విశాలభారతి, ఆంధ్రప్రదేశ్:** కాంగ్రెస్ నాయకురాలు షర్మిల టీడీపీ అధినేత చంద్రబాబును శనివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుని పెళ్లికి హాజరు కావాలని ఆయనకు వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేశ్ కు సైతం ఆహ్వానం పలికారు. కాగా, షర్మిల కుమారుడు రాజారెడ్డికి.. ప్రియా అట్లూరితో ఈ నెల 18 నిశ్చితార్థం, ఫిబ్రవరి 17న వివాహం జరగనుంది. ఇప్పటికే షర్మిల సీఎం రేవంత్ సహా పలువురు ప్రముఖులను కలిసి ఆహ్వాన పత్రికను అందించారు.

**షర్మిల ఏమన్నారంటే.?**

'నా కుమారుడి వివాహానికి రావాలని చంద్రబాబు కుటుంబానికి ఆహ్వాన పత్రికను అందజేశాను. తప్పకుండా వివాహానికి హాజరవుతానని చంద్రబాబు చెప్పారు. ఈ సందర్భంగా నా తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గురించి ప్రస్తావన వచ్చింది. వైఎస్ తో అనుబంధాన్ని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా చంద్రబాబు, లోకేశ్ కు స్వీట్లు పంపాం. కేటీఆర్, కవిత హరీష్‌రావుకు కూడా స్వీట్లు పంపాం. ప్రతి అంశాన్ని రాజకీయాలతో ముడి పెట్టవద్దు.' అని షర్మిల వ్యాఖ్యానించారు. చంద్రబాబుతో భేటీ పొలిటికల్ పరంగా చూడకూడదని షర్మిల అన్నారు. తమకు రాజకీయంగా ఏ లావాదేవీలు ఉండవు.. ఉండబోవని స్పష్టం చేశారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు సైతం తన పిల్లల పెళ్లిళ్లకు చంద్రబాబును ఆహ్వానించారని.. ఆయనా హాజరయ్యారని గుర్తు చేశారు. ఇదేమీ వింత.. విచిత్రం కాదని.. ఈ భేటీని స్నేహపూర్వక వాతావరణంగానే చూడాలని చెప్పారు. రాజకీయాలు అనేది మా ప్రొఫెషన్ అని.. ఈ క్రమంలో ఒకరిని ఒకరు మాటలు అనుకుంటామని అన్నారు. తాము కేవలం రాజకీయ ప్రత్యర్థులమేనని స్పష్టం చేశారు. అందరం ప్రజల కోసమే పని చేస్తామని.. పండుగకో, లేదా పెళ్లికో కేకు లాంటివి పంపిస్తే తప్పు పట్టాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

# హైకమాండ్ఆదేశిస్తే నాగర్‌కర్నూల్‌నుంచి పోటీ చేస్తా

మొదటిపేజీ తరువాయి

ఆరోపణలు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మరోవైపు అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అయితే రామాలయ అంశాన్ని బీజేపీ రాజకీయం చేయడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తామన్నారు. రామరాజ్యం రావాలని తొలుత పిలుపునిచ్చేంది.. కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే రాముడి సందేశం ఉందన్నారు. 'రఘుపతి రాఘవ రాజారామ్ పతీత పావన సీతారాం' అని గాంధీ చెప్పిన విషయం గుర్తుచేస్తున్నామన్నారు. మహాత్మా గాంధీ చెప్పిన మాటలను ఈ నెల 22న ప్రతి ఇంట్లో గుర్తుచేసుకోవాలని పిలుపునిచ్చారు. రాముడి గుడికి రాజీవ్ హయాంలోనే ఫౌండేషన్ వేశామని.. కోర్టు కేసుల కారణంగా కట్టలేదని చెప్పారు.

పార్టీ అధిష్ఠానం ఆదేశిస్తే తాను వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేస్తానని మల్లు రవి తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలోని మొత్తం 17 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ 16 సీట్లను గెలుస్తుందని జోస్యం చెప్పారు.

# ఢిల్లీ టు దావోస్..
# వయా మణిపూర్

మొదటిపేజీ తరువాయి

దావోస్‌లో పర్యటించనున్నారు. తెలంగాణకు విదేశీ పెట్టుబడులను ఆకర్షించే ఉద్దేశంతో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు, లండన్ పర్యటనలో పాల్గొంటున్నారు. సీఎం రేవంత్‌తో పాటు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, సీఎంవో కార్యదర్శులు, ఓఎస్డీ తదితరులు దావోస్ వెళ్తున్నారు. పది రోజుల తర్వాత సీఎం రేవంత్ నేతృత్వంలోని బృందం ఈ నెల 23న హైదరాబాద్‌కు రానుంది. ఆయన ముఖ్యమంత్రిగా పాలన చేపట్టి నెల రోజులు కావస్తోంది. హడావిడి షెడ్యూల్ తో బిజీగా ఉన్న రేవంత్ రెడ్డి పెట్టుబడుల విషయంలో తెలంగాణను నిర్లక్ష్యం చేయకూడదని భావించారు. దావోస్ అంతర్జాతీయ పెట్టుబడి సదస్సులో తెలంగాణ ప్రతినిధులు ప్రతిసారీ పాల్గొంటారు. ఈసారి మిస్ కాకూడదనే ఉద్దేశ్యంతో వెళ్లాలన్నారు. కీలకమైన ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగినప్పటికీ.. పది రోజుల పాటు విదేశీ పర్యటనకు వెళ్తున్నారు.



**రాష్ట్రంలో మరో కొత్త పారిశ్రామిక కారిడార్..**
**– కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి రిక్వెస్ట్**

హైదరాబాద్ - విజయవాడ వయా మిర్యాలగూడ నూతన పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఆమోదం తెలపాలని కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్- నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం తుది అనుమతులు మంజూరు చేయాలన్నారు. కేంద్రం తుది అనుమతులు మంజూరు చేస్తే రాష్ట్రానికి రూ.2,300 కోట్లు విడుదలవుతాయన్నారు. పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆయన కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో ప్రాధాన్య అంశంగా ఫార్మా సిటీని గత ప్రభుత్వం ప్రతిపాదించిందని, దానిని ఉపసంహరించుకొని నూతన ప్రతిపాదనలు పంపేందుకు అనుమతించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌కు నేషనల్ డిజైన్ సెంటర్ (ఎన్ఐడీ) మంజూరు చేసిందని, నాటి కేంద్ర మంత్రి ఆనంద్ శర్మ దానికి శంకుస్థాపన చేశారని ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి గోయల్‌కు గుర్తు చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఎన్ఐడీని విజయవాడకు తరలించారని, ఈ నేపథ్యంలో తెలంగాణకు ఎన్ఐడీ మంజూరు చేయాలని కోరారు.




ఎన్నికలు ముగిశాయి. కొత్త ప్రభుత్వం పూర్తి స్థాయిలో కొలువుదీరింది. ఇక కంపెనీల పెట్టుబడులపై దృష్టి పెట్టడంతో క్రమంగా రియల్ ఎస్టేట్ వైపు అందరి దృష్టి మళ్లుతున్నది. నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి, పాత ఒరవడికి ఏ మాత్రం ఇబ్బంది లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్నది. దీంతో గతంలో ఉన్న సిటీ మార్కెట్‌పై డిమాండ్ విషయంలో ఆశలు చిగురిస్తున్నాయి. ఇన్నాళ్లు ప్రభుత్వం మారితే రియల్ మార్కెట్‌పై ప్రభావం ఉంటుందని మార్కెట్ వర్గాల్లో కొన్ని అనుమానాలు ఉండేవి. కానీ ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన రావడంతో రియల్ వ్యాపారులు మార్కెట్‌పై దృష్టి సారించింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తీసుకువచ్చిన ధరణి కొంత రియల్ ఎస్టేట్ వర్గాలను ప్రతికూలంగా మారిన నేపథ్యంలో వ్యాపారులు కూడా తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. అలాంటి తప్పిదాలు మార్కెట్‌కు కొంత ప్రతికూలంగా కూడా మారాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ధరణిపై కొత్త కమిటీని ఏర్పాటు చేసి దిద్దుబాటు చర్యలతో మార్కెట్‌ను మళ్లీ ప్రోత్సహించినట్లు అవుతుంది. అదేవిధంగా ప్రభుత్వం నుంచి రియల్ ఎస్టేట్ సానుకూల వాతావరణానికి ఆస్కారం ఉండటంతో నిర్మాణ సంస్థలు కూడా కొత్త ప్రాజెక్టుల నిర్మాణం, రెసిడెన్షియల్ మార్కెట్‌లో క్రయవిక్రయాలను పెంచుకోవడంపై ఫోకస్ చేశాయి. దీంతో సంక్రాంతి తర్వాత మార్కెట్‌లో అమ్మకాల ర్యాలీ జోరందుకుంటుందని రియల్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# రియల్ జోరు... నిర్మాణాల హోరు

## ఎన్నికలు ముగియడంతో పుంజుకున్న నిర్మాణరంగం

## కొత్త ప్రాజెక్టులతో మార్కెట్ కళకళ

## సంక్రాంతి తర్వాత జోరుగా క్రయవిక్రయాలు



**హైదరాబాద్ అంటేనే వెస్ట్ సిటీ అన్నట్లుగా ఇన్నాళ్లుగా అభివృద్ధి జరిగింది. ఐటీ కారిడార్ సమీపంలో ఉన్న గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్, కొండాపూర్, రాయదుర్గం, కోకాపేట్ మంచిరేవుల వంటి ప్రాంతాలకే నిర్మాణరంగం కేంద్రీకృతమైంది. దీంతో మార్కెట్లో ధరలు ఊహించని స్థాయిలో పెరగడంతో... ఇప్పుడు మార్కెట్ దృష్టి నగరంలోని అన్నివైపులా మళ్లింది. మెరుగైన రవాణా, భూముల లభ్యత ఆధారంగా రియల్ ఎస్టేట్ సంస్థలు కొత్త ప్రాజెక్టులను నలువైపులా విస్తరిస్తున్నాయి. దీంతో ఇది వరకు వెస్ట్ సిటీలో ఉండే గేటెడ్ కమ్యూనిటీ హవా... ఇప్పుడు అన్నివైపులా వేగంగా విస్తరించడంతో... తాజాగా పదుల సంఖ్యలో గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తున్నాయి. దీంతో బడ్జెట్ హోమ్స్‌తోపాటు ఖరీదైన ఇండ్ల లభ్యత కూడా పెరిగిందని బిల్డర్లు చెబుతున్నారు.**

### నలువైపులా నిర్మాణాలు...

**విశాలభారతి, హైదరాబాద్ :**

దేశంలోని అన్ని మెట్రో నగరాల కంటే అత్యంత స్థిరమైన మార్కెట్‌గా పేరున్న హైదరాబాద్ నగరం అదే గుర్తింపుతో ముందుకు సాగుతున్నది. మోస్ట్ హ్యాపెనింగ్ సిటీకి తగినట్లుగా బిల్డర్లు, రియల్ వ్యాపారులు కూడా కొత్త ప్రాజెక్టులను మార్కెట్‌లోకి తీసుకువస్తున్నారు. సాదాసీదా ప్రాజెక్టుల నుంచి ఆల్ట్రా మోడ్రన్ లగ్జరీ ప్రాజెక్టులు కస్టమర్ల చెంతకు చేరుతున్నాయి. కొనుగోలుదారుల అభిరుచి, ఆర్థిక స్థితిగతులకు అనుగుణంగా ప్రాజెక్టులు అందుబాటులో ఉండటంతో హైదరాబాద్ మార్కెట్ పై బిల్డర్లు పూర్తి విశ్వాసంతో కొత్త ప్రాజెక్టులను తీసుకువస్తున్నారు. సిటీ నలువైపులా మోడ్రన్ విల్లాలతోపాటు, హైరైజ్ రెసిడెన్షియల్ ప్రాజెక్టులతోపాటు, కమర్షియల్ ప్రాజెక్టులు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ చుట్టూరా ఉన్న ప్రాంతాలకు క్రమంగా డిమాండ్ పెరుగుతున్నది. దీంతోపాటు నిర్మాణ సంస్థలు కొత్త ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు, మార్కెట్లోకి తీసుకువస్తున్నాయి. అలా సిటీ మార్కెట్‌కు అనుగుణంగా కొత్త ప్రాజెక్టుల లాంచింగ్, ఉన్న ప్రాజెక్టుల లో బుకింగ్‌లతో రియల్ ఎస్టేట్ సంస్థలలో హడావుడి మొదలైంది.

### కొత్త ప్రాజెక్టుల్లో పెరిగిన విస్తీర్ణం...

వినియోగదారుల అవసరాలు, మారుతున్న జీవనశైలి కారణంగా ఇండ్ల విస్తీర్ణం కూడా పెరిగింది. ఒకప్పుడు హైదరాబాద్‌లో 800 చదరపు అడుగుల నుంచి మొదలయ్యే ఫ్లాట్ విస్తీర్ణం... ప్రస్తుతం 1100 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే ఫ్లాట్లను నిర్మించడం మొదలుపెడుతున్నారు. అందుబాటులోకి వచ్చిన హౌజింగ్ లోన్, ఆర్థిక వనరులకు అనుగుణంగా సొంతిళ్లను కొనుగోలు చేసుకుంటున్నారు. ఒకప్పుడు నగరంలో రూ. రూ.60 లక్షలు దాటితే విక్రయాలు అతికష్టంగా జరిగేవి. కానీ ఇటీవల కాలంలో కోటి దాటిన ప్రాజెక్టుల్లోనే క్రయవిక్రయాలు వేగంగా పూర్తి కావడం విశేషం. ఈ స్థాయిలో పెరిగిన మార్కెట్‌కు అనుగుణంగా రూ. 2 నుంచి 6 కోట్లు విలువ చేసే లగ్జరీ ప్రాజెక్టుల సంఖ్య ఎక్కువయ్యాయి. చివరకు అవుటర్ రింగు రోడ్డు వెంబడి కూడా 3వేలకుపైగా చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త ప్రాజెక్టులను కడుతున్నారు. ఇక కోర్ సిటీలోనూ డెవలప్‌మెంట్ ట్రెండ్ మొదలు కావడం మార్కెట్‌కు మరింత కలిసి వస్తోంది. అదేవిధంగా పెరుగుతున్న డిమాండ్‌కు సరిపడా తూర్పు, ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో ఉన్న నగరంలోని ప్రధాన కేంద్రాల్లో నిర్మాణ రంగం అనూహ్యంగా పుంజుకున్నది.

### లగ్జరీ ఇండ్లకు డిమాండ్...

సిటీలో విలాసవంతమైన ఇండ్లకు క్రమంగా డిమాండ్ పెరుగుతున్నది. దీంతో మోడ్రన్, స్పేసియస్ ప్రాజెక్టులను మార్కెట్‌లోకి తీసుకువచ్చేందుకు బిల్డర్లు కూడా ప్రాధాన్యతనిస్తున్నారు. ఈ తరహా ట్రెండ్ గతేడాది నుంచే మొదలు కాగా, డిసెంబర్ నాటికి లగ్జరీ ప్రాజెక్టుల సంఖ్య గణనీయంగా పెరిగింది. తాజా నివేదిక ప్రకారం 2022 కంటే 2023 అక్టోబర్ నాటికి ఈ సెగ్మెంట్‌లో 23 శాతం వృద్ధి కనిపించింది. 23.5 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే ప్రాజెక్టుల రిజిస్ట్రేషన్లు ఏడాది కాలంలో 10శాతానికి చేరుకున్నాయి. గతేడాదితో పోల్చితే రెండు శాతం ఎక్కువగా లగ్జరీ ప్రాజెక్టుల కొనుగోళ్లు పెరగడం మార్కెట్‌కు సానుకూలంగా మారింది. దీంతోపాటు 3.5వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో కంటే మరింత విశాలంగా ఉండే నివాసాల్లోనూ స్థిరమైన వృద్ధి కనిపిస్తున్నది. ఇక బడ్జెట్ ఇండ్లకు ఏమాత్రం డిమాండ్ తగ్గకపోవడంతో... 2వేల చదరపు అడుగుల లోపు ఉండే ప్రాజెక్టులను భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. నలువైపులా లగ్జరీ ఇప్పుడు ఇతర ప్రాంతాల్లో అత్యంత విలాసంతమైన ప్రాజెక్ట్‌లు మొదలయ్యాయి. సెంట్రల్, పశ్చిమ హైదరాబాద్‌లో కొన్నేళ్ల క్రితమే ఈ తరహా ట్రెండ్ ఉండగా, ఇప్పుడు సిటీ చుట్టూరా ఉన్న ఓఆర్ఆర్ దాటి ఈ తరహా నిర్మాణాలు, ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తున్నాయి. గత నెలలో కూడా నగరంలో ఖరీదైన రెసిడెన్షియల్ ప్రాజెక్టుల లావాదేవీలు భారీగానే జరిగినట్లుగా మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో సంక్రాంతి తర్వాత మొదలయ్యే మంచి రోజులతో కొత్త ప్రాజెక్టులలో క్రయవిక్రయాలు ఊపందుకుంటాయని రియల్ వర్గాలు విశ్వాసంతో ఉన్నాయి.



### నిలకడగా ధరలు...

**నాలుగైదు నెలల ముందు నుంచే నగరంలో క్రయవిక్రయాలపై ఎన్నికల ప్రభావం పడింది. దీంతోపాటు భారీ సంస్థలు మినహా చిన్న, మధ్యతరహా ప్రాజెక్టుల్లో అమ్మకాలు ఆశించినంతగా లేవు. దీంతో కొన్ని ప్రధాన ప్రాంతాల్లోని మార్కెట్ మినహా అన్ని ప్రాంతాల్లో ధరలు నిలకడగానే ఉన్నాయి. ఎన్నికల ముగియడంతోపాటు ధరలు పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కొత్తగా వచ్చిన ఏర్పాటైన ప్రభుత్వం స్థిరంగా పాలన కొనసాగిస్తే... ధరలు పెరగడం ఖాయమని భావిస్తున్నారు. మార్కెట్‌లో ర్యాలీ ప్రారంభానికి ముందే నచ్చిన స్థిరాస్తిని ఎంపిక చేసుకుని కొనుగోలు చేయడం ఉత్తమంగా రియాల్టీ నిపుణులు సూచిస్తున్నారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను బడ్జెట్‌ను బట్టి ఎంపిక చేసుకోవడం వలన మార్కెట్ కంటే తక్కువ ధరలోనే సొంతింటిని కొనుగోలు చేసుకునే వీలు ఉంటుందని చెబుతున్నారు.**

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
జనరల్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily



# సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లా ప్రజలు బోగి, మకర కనుమ (సంక్రాతి ) పండుగలను కుటుంబ సమేతంగా ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# నివాళులర్పించిన అంతటి పారిజాత నరసింహ

**చిట్యాల, విశాలభారతి:** మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన అరూరి నర్సింహా, అంశల లక్ష్మమ్మ కొద్దిరోజుల క్రితం అనారోగ్యం తో మరణించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం వారి సంతాప సభ కార్యక్రమంలో అంతటి పారిజాత నరసింహ గౌడ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ,వారి కుటుంబాన్ని పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, చిర్రగొని శ్రీశైలం, అంతటి రాజు,మంకాల లింగయ్య, చీమల వీరేశం, నాతి బిక్షమయ్య,అంశల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# రాముని అక్షింతల పంపిణీ

**చిట్యాల, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు శివనేని గూడెం లో అయోధ్య రాముని వారి అక్షింతలు వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయం హనుమాన్ గుడి రేణుక ఎల్లమ్మ గుడి ముత్యాలమ్మ గుడి పెద్దమ్మ గుడి కోట మైసమ్మ గుడి బొడ్రాయి గుడుల శుభ్రపరచి భక్తి శ్రద్ధలతో ప్రతి గడపగడపకు వెళ్లి అక్షంతలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన మహాలింగం, గుండాల నరేష్ ఎడ్ల మహాలింగం, ఆనంద్ చొప్పరి లింగస్వామి, నాగరాజు, నాగిల్ల సుఖేందర్ చొప్పరి రాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

**నార్కట్ పల్లి, విశాలభారతి:** పట్టణంలోని హైస్కూల్, ప్రైమరీ స్కూల్ లలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటిల కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటేనే పల్లె పండుగ అని, సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని అన్నారు.ముగ్గుల పోటిల ద్వారా కొత్త తరానికి ముగ్గుల పై ఆసక్తిని కలిగేలా చేసిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్లాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కలిగిస్తే కుటుంబాలను బాగుంటాయన్న దూరదృష్టి తో ఆలోచించి వారికి అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, స్థానిక నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఉప్పల మల్సూర్ వర్ధంతి

**సూర్యాపేట, విశాలభారతి:** మాజీ శాసనసభ్యుడు దివంగత ఉప్పల మల్సూర్ ను స్ఫూర్తి గా తీసుకోవాలని సూర్యాపేట పూర్వ మిత్ర మండలి ప్రధాన కార్యదర్శి బయ్యా మల్లిఖార్జున్ అన్నారు.జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సూర్యాపేట పూర్వమిత్రమండలి ఆధ్వర్యంలో ఉప్పల మల్సూర్ 25 వ వర్ధంతి సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట శాసన సభ్యులుగా నాలుగు పర్యాయాలు శాసనసభ్యులు గా పనిచేసి నిరాడంబరమైన ప్రజా జీవితాన్ని గడిపి నేటి తరానికి ఎంతో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. శాసన సభ్యులుగా పనిచేసిన అనంతరం సిరికొండ గ్రామ సర్పంచ్ గా పనిచేసి కనీసం ఇంటి స్థలం లేకుండా పాఠశాల కు అందజేసి దాతృత్వం చాటుకున్నాడని చెప్పారు. కార్యక్రమంలో సూర్యాపేట పూర్వమిత్ర మండలి ఉపాధ్యక్షులు నల్లపాటి అప్పారావు, సభ్యులు వీర్లపాటి వెంకన్న, గీసా రాంచందర్, మట్టపల్లి రాము యాదవ్, బత్తుల దశరథ యాదవ్,నగిరే సుదర్శన్ యాదవ్, బండి సత్యనారాయణ, చారి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజాభవన్

- ప్రజాభవన్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- ప్రతి కుటుంబంలో కుటుంబ సభ్యుడినవుతా
- నిరుద్యోగులకు అండగా ఉంటా



**మణుగూరు, విశాలభారతి:** మండలంలోని ఎమ్మెల్యే అధికారిక నివాసం ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ను శనివారం ఉదయం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. తొలుత ప్రజా భవన్ లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వదించారు. ప్రజాభవన్ ప్రారంభోత్సవం సందర్భంగా పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాయం వెంకటేశ్వర్లు అభిమానులు తరలి రావడంతో ప్రజాభవన్ పరిసర ప్రాంతాలు జనసంద్రంతో కిక్కిరిసిపోయాయి. ప్రజాభవన్ ప్రారంభోత్సవం అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో అత్యధిక మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు, సహకరించిన అఖిలపక్ష నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భారీ మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని కాపాడుకుంటూ ప్రజలందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ఎమ్మెల్యే కాకుండా ప్రతి ఒక్క కుటుంబంలో సభ్యునిగా అండగా ఉంటానని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన కొనసాగిస్తామని అన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు. అదే విధంగా నియోజకవర్గంలోని నిరుద్యోగులకు కూడా అందుబాటులో ఉన్న బిటిపిఎస్, సింగరేణి, ఇతర కర్మాగారలలో ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.



# ఇసుక డంప్ సీజ్

**నూతనకల్, విశాలభారతి:** అనుమతి లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్ ను పోలీసులు, రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. నూతనకల్ మండల పరిధిలోని బిక్కుమళ్ళ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్ ను శనివారం స్వాధీనం చేసుకుని పంచనామ నిర్వహించారు. ఇట్టి విషయం పై సంబంధితులు కారింగుల మల్లయ్య, కప్పల రామ్మూర్తి కి నోటీసు జారీచేశారు. తదుపరి ఈనెల 18 న కలెక్టర్ ఆదేశాల మేరకు బహిరంగ వేలం ద్వారా ఇసుకను విక్రయించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. సీజ్ చేసిన వారిలో నాయాబ్ తాసిల్దార్ శ్రీధర్ నాయక్, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




# ధర్మ బిక్షం విగ్రహం ఏర్పాటు చేయాలి

**సూర్యాపేట, విశాలభారతి:** తెలంగాణ సాయుధ పోరాట యోధులు, తొలి తరం కమ్యూనిస్టు నాయకులు స్వాతంత్ర సమరయోధులు మాజీ ఎంపీ కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం జయంతి వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా నిర్వహించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిపిఐ ఆఫీస్ కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ రాష్ట్రం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సూర్యాపేట నియోజకవర్గ తొలి శాసనసభ్యునిగా మూడు నియోజకవర్గాల్లో సూర్యాపేట, నకిరేకల్, నల్గొండ శాసనసభ్యుడిగా అధిక మెజార్టీతో గెలుపొందిన ఆయన రెండుసార్లు నల్లగొండ పార్లమెంటు సభ్యునిగా రెండవసారి గెలుపొందిన సందర్భంలో భారతదేశ చరిత్రలో బ్యాలెట్ పేపర్ ముఖ చిత్రం మారి 480 మంది అభ్యర్థులు పోటీ చేయగా నల్గొండ నియోజకవర్గ ప్రజానీకం ఆయన గుర్తును వెతికి 70 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించిన చరిత్ర అయినది. ఆనాడు బాల్యంలోనే విద్యని అభ్యషీస్తూ నిజం నవాబును పుట్టినరోజు వేడుకను బహిష్కరించి నటువంటి చరిత్ర ఆయనకున్నదని అన్నారు. చదువుతున్న రోజుల్లోనే విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించి వసతి గృహం నిర్మించి విద్యాబుద్ధులను నేర్పించి ఆనాడు సాయుధ పోరాటానికి సయోక్తులను తయారు చేసిన చరిత్ర ఆయనకు ఉన్నదని తెలిపారు. కావున అటువంటి సాయుధ పోరాట వీర యోధునికి రాష్ట్ర ప్రభుత్వం సముచిత గౌరవనీస్తూ ఆయన జయంతి వర్ధంతిలను నేటి తరానికి ఆ మహనీయుని చరిత్రను తెలిసే విధంగా ప్రభుత్వం ఆయన జయంతి వర్ధంతిలను జరిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు దంతాల రాంబాబు, బొమ్మ గాని శ్రీనివాస్, దొరపెల్లి శంకర్, చామల అశోక్ కుమార్, ఖమ్మం పాటి రాము, నిమ్మల ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.



# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**నకిరేకల్, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ స్వామి జన్మదినం సందర్భంగానకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి స్వామి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జడల చిన్నమల్లయ్య, బోడ శ్రీనివాస్, ఏర్పుల పరమేష్ కుక్కల మోహన్, కొసనం అశోక్ లు పాల్గొన్నారు.

# శ్రీ గోదా దేవి కళ్యాణ మహోత్సవం ఆహ్వానం

**దేవాలయ చైర్మన్ బేజవాడ అనిత రెడ్డి తెలిపారు**



**విశాలభారతి, కొత్తూరు:** కొత్తూరు మండల పెంజర్ల గ్రామ లో శ్రీ స్వయంభు అనంత పద్మ నాథ స్వామి దేవాలయంలో శ్రీ గోదా దేవి కళ్యాణ మహోత్సవం ఆదివారం నిర్వహించినట్టు దేవాలయ చైర్మన్ బేజవాడ అనిత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్ నాగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు . కాబట్టి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి కోరారు..




# ఘనంగా ముగ్గుల పోటీలు

**చిట్యాల, విశాలభారతి:** క్రీడలు, ముగ్గుల పోటీలు యువతీ యువకులలో ఐక్యతను, స్నేహాన్ని పెంచుతాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా) రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం నాడు డివైయఫ్ఐ, యస్ యఫ్ ఐ, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను యం పి టి సి మెంబర్ దేశబోయిన స్వరూప, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మలతో కలిసి ప్రారంభించారు.ముగ్గుల పోటీలు విద్యార్థులు, మహిళలలోని సృజనాత్మకత ను వెలికితీస్తాయని అన్నారు. ఆనవాయితీగా సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు, కబడ్డీ, చెస్,క్యారం వంటి క్రీడా పోటీలు నిర్వహించే యువజన, విద్యార్థి సంఘాల నాయకులను ఆమె అభినందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల జెండాను యం పి టి సి మెంబర్ స్వరూప, డివైయఫ్ఐ జెండాను ఆ సంఘ నాయకులు కూరాకుల బాలరాజు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, నెలికంటి నర్సింహా పవన్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ పరమైన అంశాలపైన అవగాహన




**నల్లగొండ, విశాలభారతి:** జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఐపిఎస్ అధ్వర్యంలో పోలీస్ అధికారులకు సీనియర్ లా ఫ్యాకల్టీ న్యాయవాది ఏపూరి రాములు చే భూ వివాదాల సంబంధిత కేసులలో చట్టపరంగా దర్యాప్తులో అనుసరించవలసిన విధానం, భూ సంబంధిత సమస్యలు ఎదురైతే పరిమితి లోపు చేయవలసిన,చేయకూడని చట్టపరమైన అంశాలు, దస్తావేజులు అగ్రిమెంట్ల వివరాలు,రెవిన్యూ చట్టాలు, పోలీస్ పరిధిలో సివిల్ విషయాలలో తీసుకోవలసిన చర్యల పై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యస్.బి డిఎస్పీ సోమ్ నారాయణ్ సింగ్,నల్లగొండ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి,దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, డి.సి.అర్.బి డిఎస్పీ సైదా, సిఐలు, యస్.ఐలు పాల్గొన్నారు.



# కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**బీఆర్ఎస్ వీడి బండి రమేష్ సమక్షంలో పార్టీ కండువా కప్పకున్న పలువురు**

**విశాలభారతి,కూకట్ పల్లి:** కూకట్ మల్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ దూకుడుగా ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన పథకాలకు ఆకర్షతులైన పలువురిని పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పి స్వాగతం తెలిపారు. మూసాపేట్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, డివిజన్ అధ్యక్షులు సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో పాండురంగ నగర్ కాలనీ మాజీ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సర్దార్ ఇంద్రజిత్ సింగ్ గారితో వాసు, మహాదేవ్, విద్యాసాగర్ రాజేశ్వరరావు, సతీష్, దినేష్ మరియు 30 మంది బి ఆర్ఎస్ నాయకులు వీరందరినీ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు . ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క విధివిధానాలు మరియు సంక్షేమ పథకాలు అమలు తీరుకి ఆకర్షితులై వీరందరూ కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని, ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తుందని ప్రజలకు వివరించారు.రాబోయే రోజుల్లో మరింత మంది పార్టీలో చేరడానికి అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యనిర్వాహక అధ్యక్షులు మల్లేష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూము వేణు, తూము సంతోష్ సీనియర్ నాయకులు కే శ్రీనివాస్, నరసింహ యాదవ్, డివిజన్ ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, బిక్షపతి ముదిరాజ్, జె. నరసింహులు, ఎస్ ప్రతాప్, బి. బాలరంగప్ప, తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి సయ్యద్ మిస్బావుద్దీన్, యువజన కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు సచిన్, పల్లపు వేణు, కిరణ్ సాయి, సాత్విక్, నయీమ్, కావేటి నాగార్జున, నజీర్, మోసిన్, కోటిరెడ్డి, ఆనంద్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖర్ గౌడ్,రూపేష్, ఎన్ ఎస్ యు ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వంశీ, సాయి, జాకీర్ తదితరులు పాల్గొన్నారు

# నీటి బకెట్ లో పడి 16నెలల పాప మృతి



**విశాలభారతి, కొత్తూరు:** కొత్తూరు మున్సిపాలిటీ లోని 7 వ వార్డ్ లో 16 నెలల పాప నీటి బకెట్ లో పడి మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్టని చెందిన ధర్మేందర్ చోబె దంపతుల కూతురు శనివారం మధ్యాహ్నం ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీటి బకెట్లో పడి మృతి అక్కడికక్కడే మృతి చెందింది. దీనితో తల్లిదండ్రులు రోదనలు మిన్నంటాయి.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
5
ఆదివారం, 14.01.2024 | హైదరాబాద్



# మాజీ ఎంపీ కారుపై జోడో న్యాయ యాత్ర పోస్టర్

**నారాయణఖేడ్, విశాల భారతి:** మాజీ ఎంపీ సురేష్ కుమార్ సెట్కర్ తన కారుపై రాహుల్ గాంధీ జోడో న్యాయ యాత్ర పోస్టర్ ను తానే స్వయంగా అతికించి రాహుల్ గాంధీ చేపట్టే జోడో న్యాయాత్రను సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు

# ఆర్యవైశ్యుల సేవలు మరువలేనివి

**తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్**



**తుంగతుర్తి, విశాలభారతి:** సమాజంలో ఆర్య వైశ్యులు చేస్తున్న సేవలు మరువలేనివని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు శనివారం మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలకు, యువతకు ముగ్గుల పోటీ నిర్వహించి బహుమతి ప్రధానం ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు . అనంతరం మండల ఆర్యవైశ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి నుండి నేటి వరకు సమాజంలో ఆర్యవైశ్యులు పేద ప్రజలకు సేవలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. క్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. మండల కేంద్రంలో ఆర్యవైశ్యులకు ఉన్నటువంటి స్థలం చుట్టూ ప్రహరీకి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల, ప్రగడ అనురాధ, కిషన్, రావు మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగంటి సత్యనారాయణ, పాలవరపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# క్యాలెండరును ఆవిష్కరించిన రఘు రాజ్

**ధర్పల్లి, విశాల భారతి:** తెలంగాణ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో వెలసిన 2024 క్యాలండరును శనివారం జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి రఘు రాజ్ చేతులమీదుగా అధ్యాపకుల బృందం నూతన సంవత్సర క్యాలండరును జిల్లా కేంద్రములోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్బంగా డిఐఈఓ రఘు రాజ్ మాట్లాడుతూ.. విద్యార్థుల వార్షిక పరీక్షలకు సంసిద్దులను చేయవలసిన బాధ్యత అధ్యాపకులపై ఎంతైనా ఉందని సూచించారు. కొత్తగా క్రమబద్ధీకరణ అయిన అధ్యాపకులు కళాశాల పట్ల, విద్యార్థుల పట్ల చూపుతున్న శ్రద్ధ, ప్రతి సంవత్సరం ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి ,గ్రామా గ్రామాన ప్రభుత్వ కళాశాలలోని చదువుపై విద్యార్థులతోపాటు వారి తల్లితండ్రులకు అవగాహన కల్పిస్తూ అధిక సంఖ్యలో విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలలో విద్యాభ్యసించే విధంగా కృషి చేస్తున్న విధానం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా ఇంటర్ మీడియట్ అధ్యాపకుల సంఘం అధ్యకుడు మామిడి విట్టల్, ఉపాధ్యక్షుడు రాము,జాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్,సాయి ప్రసాద్,జిల్లాలోని ఆయా మండలాల్లోని అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# బంకుల్లో కనీస సదుపాయాలు తప్పనిసరి

**పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డి టీ మాచన రఘునందన్**



**విశాలభారతి,సికింద్రాబాద్ కంటోన్మెంట్ :** పెట్రోల్ బంక్ ల్లో వినియోగ దారులకు ఇంధన నాణ్యత, పరిమాణం తో పాటు కనీస సౌకర్యాలను బంక్ ల్లో ఉండి తీరాలని వినియోగదారుల వ్యవహారాలు, పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. శనివారం నాడు ఆయన స్థానిక పెట్రోల్ బంక్ ను తనిఖీ చేశారు ఈ సంధర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. వినియోగదారులకు కనీస సౌకర్యాలను కల్పించడంలో బంకులు యాజమాన్యం నిర్లక్ష్యం గా ఉన్నా,భాధ్యత విస్మరించినా చర్యలు తీయుకుంటామని హెచ్చరించారు. 25000 వరకు జరిమానా కూడా విధించే అవకాశం ఉందని చెప్పారు.పెట్రోల్ బంక్ ల్లో ఇంధన నాణ్యత ను పరీక్షించేందుకు అన్ని బ్లాటింగ్ పేపర్స్ అందుబాటులో ఉంటాయన్నారు. పెట్రోల్ కల్తీ ఉంది అన్న అనుమానం వస్తె ఇంధనాన్ని ఫిల్టర్ పేపర్ పై పోసి కల్తీని పసిగట్టవచ్చునన్నారు. తమ అనుమానాలను నివృత్తి చేసుకునే అవకాశం వినియోగదారులకు ఉందని రఘునందన్ స్పష్టం చేశారు. అంతే గాక పెట్రోల్ బంక్ ల్లో మరుగు దొడ్లు కూడా శుభ్రంగా నిర్వహించాలన్నారు. దుర్గంధ భరితంగా..ఉంటే పెట్రోల్ బంక్ ల్లో సేల్స్ ఆఫీసర్ నంబర్ తీసుకుని వారికి ఫిర్యాదు చేయాలని సూచించారు. స్థానిక తాసిల్దార్ , ఆర్డీఓ లేదా ఆ పై స్థాయి ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని,ఫిర్యాదు చేయాలని సూచించారు..



# వడ్డెరలను ఆదుకోవాలి'

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** వడ్డెరలకు క్వారీలు, గుట్టలపై పూర్తి హక్కులు కల్పించాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేష్ డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం ఇంద్రారెడ్డినగర్‌లో వృత్తిదారుల సమావేశానికి ముఖ్య అతిథిగా విఘ్నేష్ హాజరై మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76ఏళ్లు గడుస్తున్నా వడ్డెరల జీవితాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. క్వారీలను ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడం ద్వారా తమ జీవితాలు నాశనం అవుతున్నాయని మండిపడ్డారు. 50ఏళ్లు నిండిన వడ్డెరలకు పెన్షన్లు ఇవ్వాలని, సొసైటీల ద్వారా లోన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఇబ్రహీంపట్నం పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వరికుప్పల ఎల్లాస్వామి, ప్రధాన కార్యదర్ గా దండుగుల రాజు, సహయకార్యదర్శులుగా దండుగుల బాల్ రాజ్, వల్లేపు మన్యం, ఉపాధ్యక్షులుగా వరికుప్పల రవి, దండుగుల మల్లేష్, సోషల్ మీడియా కన్వీనర్‌గా దండుగుల రమేష్, సలహాదారులుగా ఓర్సు రాజు, కోశాధికారిగా దండుగుల పెద్దలు, కమిటి సభ్యులుగా దండుగుల చిన్నబాలయ్య, దండుగుల రాజు, వరికుప్పల రాజు, వరిప్పకుల బాలరాజ్, ఇరుగదిండ్ల వెంకటయ్య, వల్లేపు దేవయ్య, గోగుల. మన్యం, జెరుపట్టి రాజు, ఇరుగదిండ్ల మసయ్య, వరికుప్పల మల్లేష్, వరికుప్పల యాదయ్యతోపాటు 50 మందితో కమిటి వేసినట్లు తెలిపారు.

# 59 జీవో లబ్దిదారులకు న్యాయం చేయాలి'



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** తెలంగాణ వ్యాప్తంగా 58, 59 జీవోల కింద రిజిస్ట్రేషన్ చేసుకున్న లబ్దిదారులకు వెంటనే పత్రాలు అందజేయాలని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బోసుపల్లి ప్రతాప్ డిమాండ్ చేశారు. కేసీఆర్ సర్కార్ హయాంలో ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో 58, 59కింద వేల సంఖ్యలో ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. దరఖాస్తులను పరిశీలించిన అధికారులు కొన్నింటిని రిజిస్ట్రేషన్ కూడా చేశారన్నారు. కానీ రాష్ట్రంలో ప్రభుత్వం మారడం వల్ల ప్రజలకు పట్టా పత్రాలు ఇవ్వడంలో ఆలస్యం జరిగిందన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయా జీవోల కింద దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు, పేదవర్గాలకు వెంటనే పత్రాలు అందజేసి, న్యాయం చేయాలని బోసుపల్లి ప్రతాప్ కోరారు.



# స్వచ్ఛ ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న స్వచ్ఛ ఆటో కార్మిక సంఘం నాయకులు సీఐటీయూ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని తొర్రూరులోని క్యాంప్ కార్యాలయంలో కలిసి, సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని అందజేశారు. సమస్యలపై ఎమ్మెల్యే రంగారెడ్డి స్పందిస్తూ వీలైనంత త్వరలో తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్ మాట్లాడుతూ తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో చెత్త డంపింగ్ యార్డ్ లేకపోవటంతో చెత్తను డంప్ చేయడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారనీ అనివార్య పరిస్థితుల్లో జీహెచ్ఎంసి పరిధిలో ఉన్న ఉప్పల్, నాగోల్, రామాంతపూర్ లాంటి ప్రాంతాలకు వెళ్లి అక్కడి అధికారులకు, సూపర్ వైజర్లకు లంచాలు ముట్టజెప్పి చెత్తను డంప్ చేయాల్సి వస్తోందనీ ఆవేదన వ్యక్తం చేశారు. గత 5సంవత్సరాల నుండి ఇంటింటికి ఆయా ఇంటి యజమానులు ఇచ్చే కేవలం వంద రూపాయలతోనే జీవనం సాగిస్తున్నారనీ పెరుగుతున్న ధరలతో పోల్చుకుంటే వచ్చే ఆదాయం పెట్రోల్ డీజిల్ ఇతర ప్రయాణపు ఖర్చులకే సరిపోవడం లేదని అన్నారు. ఈ నూతన సంవత్సరం నుండి స్వచ్ఛ కార్మికులకు ఇంటికి రూ.150/ ల చొప్పున పెంచేందుకు మున్సిపల్ కౌన్సిల్ లో తీర్మానం చేయించాలని, తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని శాశ్వత డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏం సత్యనారాయణ స్వచ్ఛ ఆటో కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎస్. వస్రయ్య ఏ రామకృష్ణ కోటయ్య సిద్ధూ జహంగీర్ రాజు సీతారాములు సతీష్ కళ్యాణ్ చిన్న బాలు భీమేష్ నరసింహ తదితరులు పాల్గొన్నారు



# సెలూన్ ను ప్రారంభించిన డీస్పీ

**సూర్యాపేట, విశాలభారతి:** ఆధునిక మానవుడు అందంగా, స్టైల్ గా కనబడడానికి ప్రాధాన్యత ఇస్తున్నాడని, తద్వారా కార్పొరేట్ నగరాలకు దీటుగా జిల్లాలు పట్టణాలలో కూడా సెలూన్ రంగం వేగంగా విస్తరిస్తుందని సూర్యాపేట సబ్ డివిజనల్ అధికారి పరికనాగభూషణం అన్నారు. శనివారం సూర్యాపేటలోని కుడ కుడరోడ్డులో గాంధీ విగ్రహం వద్ద న్యూ లుక్ హెయిర్ అండ్ బ్యూటీ నూతన సెలూన్ ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. న్యూ లుక్ తో స్టైల్ వస్తుందని, యువత అలంకరణకు నూతన టెక్నాలజీని జోడించి కొత్త కొత్త అందాలకు మెరుగులు దిద్ది మనిషి మరింత మెరుగుగా,అందంగా కనిపించేలా కొత్తగా రకరకాల విధానాలు అందుబాటులో ఉన్నాయన్నారు. నేటి హైటెక్ కాలంలో మోడ్రన్ మ్యాన్ మరింత నాజూకుగా అందానికి మెరుగులు దిద్దుకుంటూ, కొత్త వారిలా, అందరి దృష్టిని ఆకర్షించేలాగా, వెరైటీగా కనిపించేలాగా ప్రతి మనుషి లో కనిపించని ఒక తపన ఉంటుందని వివరించారు. నాణ్యమైన సేవలను అందిస్తూ, కష్టమర్లను తృప్తిపరుస్తే మరింత ఆదరణ లభిస్తుందని, ప్రతిభకు మెరుగులు దిద్దుకొని, వృత్తిలో ఆధునికతను సంతరించుకొని వినయంతో, లౌక్యంతో కస్టమర్లను ఆకట్టుకుని, ఆధునిక సేవలను అందించి అందానికి సొబగులు అద్దాలన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిర్వాహకులు రామకృష్ణ వి. వెంకట్ , సత్య భాస్కర్, విజయకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యా వాలంటీర్లకు జీతాల చెల్లింపు

**చర్లపల్లి,విశాలభారతి:** చర్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా వాలంటీర్లగా పని చేస్తున్న సునీత, మంజులకు బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా వారి జీతాలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యా వాలంటీర్లకు తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జీతాలు చెల్లించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, హెచ్ఎం శోబారెడ్డి, విజయ్ కుమార్, గురు నందన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# జింకాలవాడ బస్తీ నూతన కార్యవర్గం ఎంపిక

**అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**కూకట్ పల్లి, విశాలభారతి:** మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జింకాలవాడ బస్తీ సంక్షేమ సంఘం నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శనివారం నూతన అధ్యక్షుడు ఎస్. రాములు, కార్యదర్శిగా సిహెచ్ బాల నరసింహులు ను కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఘనంగా శాలువతో సన్మానించి ఎన్నికైన నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు బస్తీలోని పలు సమస్యలు వివరించగా కార్పొరేటర్ స్పందించి అధికారులతో సంప్రదించి వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తానని, కాలనీ అభివృద్ధి పనులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షులు ఎస్. రాములు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు బస్తీ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. బస్తీ అభివృద్ధి కొరకు ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జింకలవాడ సంబంధించిన పెద్దలు రాజ్ కుమార్, జి వెంకటేష్ పోలీస్ వెంకటేష్ సురేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తు విద్యుత్ వాహనాలదే

- విద్యుత్ వాహనాలు పర్యావరణహితం
- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి:** విద్యుత్ తో నడిచే వాహనాలను కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తుందని, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 18 సంవత్సరాలు దాటిన ఆడపిల్లలు విద్యను అభ్యసించడానికి ఉచితంగా విద్యుత్ వాహనాలను అందించే అంశం పరిశీలనలో ఉందని మాజీ మంత్రి సీనియర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి చెప్పారు. శనివారం జాతీయ రహదారి పక్కన గల టీవీఎస్ షో రూమ్ లో టీవీఎస్ టు వీలర్ ఐ క్యూబ్ విద్యుత్ వాహనాలను ఆయన లాంచనంగా ప్రారంభించి మాట్లాడారు. రానున్న భవిష్యత్తు అంతా విద్యుత్ తో నడిచే వాహనాలదే అని, ఎలక్ట్రిక్ బైక్ ల వలన పర్యావరణం కు ఎలాంటి ఇబ్బంది లేదని వివరించారు. విద్యుత్ తో నడిచే వాహనాలు వాడటం వలన ఆర్థికంగా ఎదుగుదల ఉంటుందని, పెట్రోల్, డీజిల్ ఖర్చులు తప్పుతాయని, టీవీఎస్ ఎలక్ట్రికల్ బైక్ మూడు గంటలు చార్జింగ్ చేస్తే 100 కిలోమీటర్లు ప్రయాణిస్తుందని అంటే కిలోమీటర్ కు పది పైసలు మాత్రమే పడుతుందని వెల్లడించారు. పర్యావరణం హితంతో పాటు కాలుష్య నివారణ, ముఖ్యంగా శబ్ద కాలుష్యం కూడా ఉండదన్నారు. కార్యక్రమంలో సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్స్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# టియుఎఫ్ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గా మాదాసు శ్రీనివాస్ నియామకం

**కూకట్ పల్లి, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి కొట్లాడిన తెలంగాణ వాదులందరికీ న్యాయం చేకూరాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ నూతనంగా ఎన్నికైన మదాసు శ్రీనివాస్ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ నియోజకవర్గం, కోహెడ మండల వెంకటేశ్వర పల్లె గ్రామానికి చెందిన మాదాసు శ్రీనివాస్ ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టి యు ఎఫ్) హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గా నియమిస్తూ ఉద్యమకారుల రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ గోవిందు వెంకటేశం నేత చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సొంత ప్రయోజనాలను పక్కనపెట్టి రాష్ట్ర సాధన కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని ఆయన అన్నారు నా మీద నమ్మకంతో నా నియామకానికి సహకరించిన రాష్ట్ర ఛైర్మెన్ చీమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, కోఆర్డినేటర్ గోవిందు, వెంకటేశం, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కుమారస్వామి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న ఉద్యమకారుల అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఆని అన్నారు.

# ప్రజలారా.. బి అలర్ట్

- రామమందిరం పేరుతో మీకు వాట్సాప్లో మెసేజ్
- డీఎస్పీ రాఘవేంద్రరావు, సీఐ శివ ప్రసాద్



**పినపాక, విశాల భారతి :** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవ ఈవెంట్‌కు వీఐపీ టిక్కెట్ల పేరుతో సైబర్ నెరగాళ్లు మోసానికి పాల్పడే అవకాశం ఉందని ఏపీకే ఫైల్‌ను డౌల్ లోడ్ చేసుకోమని సందేశం వస్తే అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ,సూచనలు చేస్తున్నామని మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు,ఈ. బయ్యారం సీఐ శివ ప్రసాద్ తెలియజేశారు. సైబర్ నేరగాళ్లు మీ మొబైల్ లోకి వచ్చిన మెసేజ్ నుండి ఏపీకే ఫైల్స్ డౌన్ లోడ్ చేస్తే మీ డేటాను దోచుకుంటారన్నారు. సైబర్ నేరగాళ్లు ప్రజల నుంచి డబ్బులు కొట్టేయడానికి ఏ అవకాశాన్నీ వదులుకోరని, ప్రజలకు ఆసక్తిని కలిగించే ఏ అంశం అయినా దోచుకోవడానికి మార్గంగా ఎంచుకుంటారన్నారు. సైబర్ నేరాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 నెంబర్ గుర్తుపెట్టుకోవాలని తెలియజేశారు.




## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**నకిరేకల్, విశాలభారతి:** పీఆర్టీయు తెలంగాణ క్యాలెండర్ ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలోనే ప్రతిభ గల ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య బోధన అందుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేస్తామన్నారు. ఉపాధ్యాయుల సమస్యలని కూడా ప్రభుత్వం పరిష్కరిస్తుందని, ఉపాధ్యాయుల శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు ఉపాధ్యాయుల సమస్యల గురించి ఎమ్మెల్యే కు తెలుపగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాదం బిక్షపతి, స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు దంతూరి సైదులు, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బుద్ధ కృష్ణమూర్తి, చిట్యాల మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు రెబల్లె శరత్,బండ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్లిగవ్వ ఇవ్వకుండా
# ఆసుపత్రి త్వరగా నిర్మించమంటే ఎలా?

- ప్రభుత్వ చొరవతో 50పడకల ఆసుపత్రి త్వరగా పూర్తి అయ్యేలా చూస్తా.
- వైద్యం పేరిట ప్రైవేట్ ఆసుపత్రులు దోపిడికి పాల్పడితే సహించేది లేదు.
- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"



**షాద్ నగర్,విశాలభారతి:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం పనులు మంజూరు చేసి చిల్లిగవ్వ చేతిలో పెట్టకుండా కాంట్రాక్టర్లను ఆస్పత్రులు త్వరగా కట్టమంటే ఎలా కడతారు? రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంతో మాట్లాడి నిధులు మంజూరయ్యేలా చూసి పనులు తొందరగా సాగేలా కృషి చేస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడ (అలీ సాబ్ గూడ)లో నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిని త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పేదలకు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందేలా చూస్తాం అని భరోసా ఇచ్చారు. అలాగే వైద్యం పేరిట ప్రైవేట్ ఆసుపత్రులు దోపిడికి పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేతలు బాబర్ ఖాన్,తిరుపతిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,అగ్గనూర్ బస్వం,బాలరాజు గౌడ్, శ్రీశైలం,మసూద్ అలీ ఖాన్,ముబారక్ అలీ ఖాన్, ఖదీర్,రమేష్ గౌడ్,అశోక్,నర్సింహా,శ్రీధర్ గౌడ్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ జట్టుకు పినపాక విద్యార్థిని

**పినపాక, విశాల భారతి :** పినపాక మండలానికి చెందిన పదవ తరగతి విద్యార్థిని క్రికెట్ లో సత్తా చాటి అండర్ 17 జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుంది. వివరాల్లోకి వెళితే పినపాక మండలం గడ్డంపల్లి గ్రామానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు పోలెబోయిన అనిల్ కుమార్, అరుణ దంపతుల కుమార్తె వైష్ణవిరత్నకు క్రికెట్ అంటే ఇష్టంతో క్రికెట్ ఆటలో ఆసక్తి పెంచుకుంది. మణుగూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతూ తండ్రి వ్యాయామ ఉపాధ్యాయుడు కావ డంతో క్రీడలపై వైష్ణవిరత్న మక్కువ పెంచుకుంది. దీంతో తల్లిదండ్రులు భద్రాచలంలోని ఓ క్రికెట్ అకాడమీలో శిక్షణ ఇప్పించారు. ఆటపై పట్టు సాధించి ఇటీవల జరిగిన పలు జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాదించి అండర్17 తెలంగాణ క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించే స్థాయికి చేరింది.



## బాధిత కుటుంబానికి ఝాన్సీరెడ్డి పరామర్శ

**దేవరుప్పుల, విశాలభారతి:**మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చీమల కొమురయ్య కుమారుడు కొడుకు చీమల రాము గత వారం మరణించగా ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి కొమురయ్య కుటుంబాన్నిపరామర్శించి,వారికి మనో ధైర్యాన్ని నింపి,కాంగ్రెస్ పార్టీ అన్నీ విధాల ఆదుకుంటుందని హామీ ఇచ్చిన పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్,ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్,బిసిసెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్,యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్,సీతారాంపురం గ్రామ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు వరికెల రతన్ జీ,నాయకుడు జహంగీర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులున్నారు.



## ఎన్ఎస్ యుఐ అధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

**చిట్యాల, విశాలభారతి:** వెలిమినేడు గ్రామంలో ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంటును గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య ప్రారంభించి మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రీడల్లో రాణించి గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి కార్యదర్శి చిరగొని శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చీమల వీరేశం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ, ఎన్ఎస్ యుఐ గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

**శాలిగౌరారం ,విశాలభారతి:** తిరుమ్మలరాయిని గూడెం గ్రామంలోని శ్రీమన్నారాయణ స్వాముల ఆధ్వర్యంలో శనివారం సుదర్శన హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు స్వాములతో కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని ఆ భగవంతుడి ఆశీస్సులతో ఇంటిల్లిపాది సుఖసంతోషంగా పాడిపంటలు పండించి కుటుంబం అంతా సంతోషకరంగా ఉండేవిధంగా భగవంతుడు చూడాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర రణీల యాదగిరి, మండల పార్టీ అధ్యక్షులు సమరం రెడ్డి ,డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ ,మండల కాంగ్రెస్ నాయకులు చాడ సురేష్ రెడ్డి,ఎంపిటిసి నోముల జనార్ధన్ యాదవ్ , వేముల గోపినాథ్, చామల మహేందర్ రెడ్డి, నోముల రవి తదితరులు పాల్గొన్నారు



## పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**హైదరాబాద్,విశాలభారతి:** కీసరలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. 'ఇతిహాస' థీమ్ తో అత్యంత ఉత్సాహంగా ఈ కార్యక్రమం కొనసాగింది. దశావతారాల కథలను విష్ణువు యొక్క దివ్య స్వరూపాలు పురాణ వాస్తవికతను, పవిత్ర గ్రంథాల నుంచి ప్రాచీన భారతదేశ వైభవం వరకు, అద్భుతమైన ప్రదర్శనలు కన్నుల విందుగా కలిగించాయి. ప్రతిభావంతులైన విద్యార్థుల ప్రదర్శనకు 3000 మందికి పైగా ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంకటేశం, సుప్రీం కోర్టు అడ్వకేట్ నేహ త్యాగి, సూపర్ సింగర్ మాళవిక, రెజోనెన్స్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీపీఎస్ పీజీఓఎస్ చైర్మన్ మల్కా కొమరయ్య మాట్లాడుతూ స్కూళ్లలో చదువుకుంటున్న 45వేలమంది విద్యార్థుల బాధ్యత తనదేనని, వారందరూ నాయకత్వ లక్షణాలతో, మంచి వ్యక్తిత్వంతో జీవితంలో ఎదగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.



## క్రీడలతో ఆరోగ్యం, ఆనందం

**ఆమనగల్లు సిఐ వెంకటేశ్వర్లు**



**కల్వకుర్తి, విశాల భారతి:**క్రీడలతో ఆరోగ్యం, ఆనందం సాధ్యమవుతుందని కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కడ్తాల్ మండల పరిధిలోనిచరికొండ గ్రామంలో సామజికవేత్త స్పాన్సర్ మహ్మద్ రఫిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన చరికొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటును ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయనిచెప్పారు. గ్రామీణ క్రీడాకారులు టోర్నమెంట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామ యాదిరెడ్డి, లింగం గౌడ్, కె గణేష్, రమేష్, ఉడుతల వెంకటయ్య, జహంగీర్ పాషా, అజీమ్, తిరుపతి, శ్రీశైలం, హరిచంద్ర తదితరులు పాల్గొన్నారు.



## విద్య ద్వారా అగ్ర శిఖరాలకు చేరుకోవచ్చు

**ప్లే స్కూల్ విద్య చిన్నారుల మానసిక వికాసానికి దోహదం చేస్తుంది**

**సూర్యాపేట, విశాలభారతి:** చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ప్రతిభావంతులుగా తయారవుతారని తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్ణయించబడుతుందని ప్రతివారు కూడా విద్యను అభ్యసించడం వలన జీవితంలో అగ్ర శిఖరాలకు చేరుకోవచ్చని టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు గండూరి ప్రకాష్ హ్యాపీ మిడోస్ పాఠశాల చైర్మన్ తీగల జయలక్ష్మి అన్నారు. చిన్నారి విద్యార్థులపై పుస్తకాల బరువును పెంచి విద్యను అందించడం ద్వారా వారిలో మానసిక ఎదుగుల లోపిస్తుందనీ చెప్పారు. శనివారం సూర్యాపేట లోని రైతుబజార్ సమీపంలో వాటర్ ట్యాంక్ ఎదురుగా హ్యాపి మీడోస్ ప్లే స్కూల్ ను విద్యాసంస్థల చైర్మన్ తీగల జయలక్ష్మి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే మంచి అలవాట్లతో సభ్యత సంస్కారం నేర్పుతూ నాణ్యమైన విద్యను అందించాలని, విద్యను నిర్బంధంగా కాకుండా ఒక ఆట ఒక పాటలా నేర్పాలని, మొక్కగా ఉన్నప్పుడే విద్యార్థులు అన్ని రకాలుగా ధారణ శక్తి కలిగి ఉండి నేర్చుకుంటారని, అప్పుడే పాఠశాలో అడుగుపెట్టిన చిన్నారులకు ఆటపాటలతో విద్యాను అందించడం ద్వారా వారు మానసికంగా ఎదుగుతారని, ఉల్లాసంగా, ఉత్సాహంతో విద్యను అభ్యసిస్తారని అన్నారు. చిన్నారులకు ప్రకృతిని పరిచయం చేయడం, డిజిటల్ క్లాస్ రూంల ద్వారా భోధన, ప్రత్యేకంగా శిక్షణ పొందిన టీచర్ల ద్వారా ఆధునికమైన,నాణ్యమైన విద్యను అందించడమే తమ పాఠశాల ప్రత్యేకత అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, చక్రహరి నాగరాజు, మోత్కూరి సందీప్, చల్లా లక్ష్మికాంత్, బెలిదె శ్రీనివాసులు, ముస్లిం మైనార్టీ నాయకుడు సోహెల్, గుడిసె శేఖర్, ఎలుగూరి రామ్మూర్తి గౌడ్, నల్లపాటి శ్రీధర్, హరీష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**దేవరుప్పుల, విశాలభారతి:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామంలో బుల్స్ కాలనీ అధ్వర్యంలో పాలకుర్తి నియోజక వర్గ వ్యాప్తంగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్,మండల ఎస్సై శ్రావణ్ కుమార్ లు పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని,చదువుతో పాటు క్రీడలు కూడా ఒక భాగమని,మీరందరూ బాగా ఆడి బహుమతులు గెలవాలని కోరారు . కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,క్రీడాకారులు ,తదితరులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా నిమ్మ లింగారెడ్డి**
**ఎన్నిక ఏకగ్రీవం**

**పినపాక, విశాల భారతి :** మండల అంబేద్కర్ ప్రెస్ క్లబ్ ను శనివారం నాడు పినపాక మండల కేంద్రంలో ఎన్నుకొన్నారు. 20 మంది విలేకరులు హాజరై ఏకగ్రీవంగా కమిటీని ఈ విధంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో నూతన కమిటీ ని ప్రకటించారు.గౌరవ సలహాదారునిగా గద్దల వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షునిగా గుండు నరసింహమూర్తి అధ్యక్షునిగా నిమ్మ లింగారెడ్డి, ఉపాధ్యక్షునిగా గుమాస్ గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా అచ్చా నవీన్ ,సహాయ కార్యదర్శిగా కల్తీ ప్రభాకర్, కోశాధికారిగా గద్దల సమ్మయ్య, సంయుక్త కార్యదర్శిగా బిజ్జం వెంకట్రామిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సోంపల్లి సాయి, తోకల సాయి, కొండేరు రామారావు, సత్రం రాము, కమిటీ సభ్యులుగా కదిర రాజు , నైనారపు నాగేశ్వరరావు, గొడిశాల దామోదర్, రమేష్ లను ఎన్నుకున్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను అధికారులకు తెలియజేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ప్రెస్ క్లబ్ పనిచేస్తుందని తెలియజేశారు.

# వినతిపత్రం అందజేత

**సర్పంచ్ దండ రేణుక అశోక్ రెడ్డి**



**శాలిగౌరారం,విశాలభారతి :**అక్కేనపల్లి గ్రామం నుండి బైరవునిబండ ,తక్కెళ్లపాడు, ఆకారం,వల్లాల పెర్కకొండరాం వరకు మంజూరైన రాచకాలువకు భూ సేకరణ చేసారని కాల్వ పనులు వీలైనంత త్వరగా చేసేలా కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు కు బైరవుని బండ గ్రామ సర్పంచ్ దండ రేణుక అశోక్ రెడ్డి వినతిపత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ సేకరణ చేసిన రైతులకు ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదని రైతులకు భూసేకరణ డబ్బులు ఇవ్వనందున ఆ పని చేపట్టిన కాంట్రాక్టర్ పనులు చేయలేక పోయాడని ఇట్టి కాల్వ మంజూరై సుమారు నాలుగు సంవత్సరాలు అవుతున్నప్పటికీ పనులు సాగడం లేదని రైతులకు నష్టపరిహారం చెల్లించి పనులను వేగవంతం చేసి రైతులను ఆదుకొని రైతులందరికీ సాగునీరు అందించుటకు కృషి చేయాలన్నారు.



## శివరావు షేట్కార్
# ఆశయ సాధనకు కృషి చేయాలి

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ నియోజకవర్గం స్వతంత్ర సమరయోధులు దివంగత మాజీ ఎమ్మెల్యే శివరావు శెట్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కుమారుడు మాజీ జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు సురేష్ షేట్కార్, ఖేడ్ శాసన సభ్యులు పట్లోల సంజీవ్ రెడ్డి అన్నారు. శివరావు శెట్కర్ 28వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన సమాధి వద్ద ఏర్పాటు చేసిన సర్వ ధర్మ సమ్మేళనం వర్ధంతి సభలో సురేష్ షేట్కార్, సంజీవ్ రెడ్డి మాట్లాడారు. అనంతరం సమాధి వద్ద కుటుంబ సభ్యులు, అభిమానులు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పులు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షేట్కార్, సంగీత జిత్తు షేట్కార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి, పిసిసి సభ్యులు శంకరాయస్వామి, కే శ్రీనివాస్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షేట్కార్ ,సాగర్ షేట్కార్,శివ రావు షేట్కార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆనంద్ స్వరూప్ షేట్కార్ ,కాంగ్రెస్ కార్యక్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్


## ముత్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి విప్లవ జోహార్లు



మహబూబాబాద్, విశాలభారతి: బయ్యారం గ్రామానికి చెందిన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ బయ్యారం మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ముత్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హఠాత్ మరణం చెందటం పట్ల సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ అశ్రునివాళి అర్పించి వారి కుటుంబానికి బంధుమిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలుపుతున్నాం. శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయ వృత్తి చేస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంగం నిర్వహిస్తున్న పోరాటాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ తమ ఉపాధ్యాయ వృత్తిని సక్రమంగా నిర్వహించారని ప్రజలందరితో కలిసిమెలిసి జీవించాడని సామాజిక విలువలను కాపాడటంలో తన వంతు కృషిని కొనసాగించాడని వారి మరణం ఉపాధ్యాయులకే కాకుండా సమాజానికి కూడా కొంత నష్టమని భావిస్తున్నాం అని అన్నారు.





## ముగిసిన నాతరి స్వామి క్రికెట్ టోర్నమెంట్

**యువత క్రీడల్లో రాణించాలి**

**బెల్లంపల్లి, విశాల భారతి:** బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి పట్టణం ఏ ఎం సి గ్రౌండ్ నందు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి ప్రారంభించిన నాతరీ స్వామి బెల్లంపల్లి నియోజక వర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఈ నేల 7 వ తారీఖున ప్రారంభమై శనివారం రోజున పూర్తి కావడం జరిగింది. ఈ టోర్నమెంట్లో 24 టీంలు పాల్గొని క్రీడాకారులు వారి వారి ఆటను ప్రదర్శించారు. శనివారం ఫైనల్ మ్యాచ్లో ఫ్రెండ్స్ లెవెన్ విజయం సాధించగా.. నాతరి స్వామి విన్నర్ కి రూ.44,444, రన్నర్ కి రూ.22,222 నగదును అందించారు. ఈ టోర్నమెంట్ విజయవంతం చేయడం కోసం కృషి చేసిన మహమ్మద్ ఇమ్రాన్, మంద కిషన్, అంతడుపుల కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్ హాజరై మాట్లాడారు. బెల్లంపల్లి పట్టణంలో నియోజకవర్గ స్థాయిలో గత వారం రోజుల నుండి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న నాతరి స్వామికి ధన్యవాదాలు తెలియజేస్తూ సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం బెల్లంపల్లి నియోజకవర్గ యువతకు చాలా సంతోషదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తొంగల మల్లేష్, బెల్లంపల్లి నియోజక వర్గం అధికార ప్రతినిధి బత్తుల రవి , నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎనగందుల వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి జాడి మహేష్ , ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ థామస్ తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ పట్టణంలోని ముదిరాజ్ సంఘం బాధ్యుల ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి చేతుల మీద నూతన సంవత్సర క్యాలెండర్ మంగల్పేట్ లోని ముదిరాజ్ భవన్ లో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దారం శంకర్, ఏలుగొట్ల రామకృష్ణ, మూడ రామచందర్, కొత్త ఆంజయ, అవుటి శంకర్, గుండు మోహన్ ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో లక్ష బిల్వార్చన



**భీమదేవరపల్లి, విశాల భారతి:** మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో శనివారం ఆలయ అర్చకులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారికి లక్ష బిల్వార్చన, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం పూజలను నిర్వహించారు. రాష్ట్రంలోని అన్నివర్గాలు సుఖసంతోషాలతో జీవనం సాగించేందుకు స్వామి వారు అనుగ్రహించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

**నేడు భోగి పండుగ..**

భోగి పండుగను పురస్కరించుకొని కొత్తకొండ వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అమ్మవారికి శ్రీ చెక్కార్చ నవరవణ పూజలు అర్చకులు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం కడిపికొండ, ఉల్లిగడ్డ దమేర గ్రామాలకు చెందిన శాలివాహన కుమ్మరులు వీరబోనం సమర్పించి ఆలయ ప్రవేశం చేసి వీరభద్ర స్వామికి భద్రకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారు.



## పురోహిత సార్వభౌమకు సన్మానం

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ లో శనివారం అయ్యప్ప స్వాములు ఇరుముడి సందర్భంగా పురోహిత సార్వభౌమవేద పండితులు గురురాజ శర్మకుశేష వస్త్రంతో సన్మానాన్ని నర్సింలు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో సాయి సంగమేశ్వర్, పరమేశ్వర్ ముదిరాజ్, కోటగిరి శ్రీనివాస్, విజయ్ దారం, నవత సాయి, దన్ రాజ్ పాల్గొన్నారు.



## డిసిసి ప్రధాన కార్యదర్శికి చైర్మన్ సన్మానం

**నారాయణఖేడ్, విశాల భారతి :** నారాయణఖేడ్ లోని అతి పురాతనమైన కాశీనాథ్ మందిరం నుండి శనివారం రేజింతల్ సిద్ధి వినాయక మందిరం 224వ జయంతి ఉత్సవాల సందర్భంగా పండరి పుర్ అంబదాస్ మహారాజ్ ఆధ్వర్యంలో కాలినడకన బయలుదేరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ చైర్మన్ బి హనుమన్లు సెట్, ఫర్టిలైజర్ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు భక్తులు పాల్గొన్నారు.



### దళిత క్రైస్తవ దండోరా రాష్ట్రకోఆర్డినేటర్ గా

## సతీష్ కుమార్ మాదిగని యామకం

**సికింద్రాబాద్, విశాలభారతి:** దళిత క్రైస్తవ దండోరా తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గా కాశీ సతీష్ కుమార్ మాదిగను దక్షిణాది రాష్టాల కోఆర్డినేటర్ గా రఘుముద్రి పీటర్ ను నియమించినట్లు జాతీయ కో ఆర్డినేటర్ ప్రొ. గాలి వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఉస్మానియా అర్ట్స్ కాలేజీ ముందు నియామక పత్రాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. భారత రాజ్యాంగం భారత పౌరులందరికి అధికరణ 25,26 ప్రకారం మత స్వేచ్ఛ సమానంగా కల్పించినా దళితులకు మాత్రం రాష్ట్రపతి ఆర్డర్ 1950 పేరా 3 ప్రకారం హిందూ మతం నుండి క్రైస్తవ మతం లేదా ఇస్లాం లోకి మారితే 15% రిజర్వేషన్లు రద్దు అవడం రాజ్యాంగ వివక్షత అని దాన్ని వెంటనే తొలిగించి దళిత క్రైస్తవుల కు ఒసి , బీసీ,ఎస్టీ క్రైస్తవుల కు ఇచ్చినట్లు దళిత క్రైస్తవుల 15% రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే అంశం పై వరంగల్ లో ఫిబ్రవరి లేదా మార్చ్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కలుషిత నీటి ఇక్కట్లను తొలగించిన కమిషనర్



**మందమర్రి టౌన్, విశాల భారతి:** మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డ్ గాంధీ నగర్ లో కలుషిత నీటితో బస్తి వాసులు తాగునీటి కోసం పడ్డ తీవ్ర ఇక్కట్లను మున్సిపల్ కమిషనర్ గాదె రాజు తొలగించారు. గాంధీ నగర్ లో సుమారు 350 కుటుంబాలు ఉండగా మిషన్ భగీరథ ద్వారా బస్తి వాసులకు తాగునీరు అందుతుంది. గత నెల రోజులుగా పైప్ ద్వార వచ్చే నీరు పూర్తిగా కలుషితమై వస్తుండటంతో బస్తి వాసులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కలుషిత నీరు ఎక్కడి నుండి వస్తుందో తెలియక బస్తి వాసులు ఒకింత అయోమయానికి గురయ్యారు. బస్తి వాసుల తాగునీటి సమస్యపై కాంగ్రెస్ యువ నాయకులు ఎండి. జావిద్ ఖాన్ నేతృత్వంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ గాదె రాజు ఫిర్యాదు చేయగా తక్షణమే కమిషనర్ స్పందించి తన సిబ్బందినీ పంపించారని జావిద్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా సమస్య పై వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన కమీషనర్ గాదె రాజుకు బస్తి వాసులు ధన్య వాదాలు తెలిపారు.



## ధర్పల్లిలో వికసిత్ భారత్

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం కేంద్ర ప్రభుత్వం అధికారుల ఆధ్వర్యంలో వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మణ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి పథకాలను ప్రతి గ్రామంలో ప్రజలకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ఊరెళితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి



**ధర్పల్లి, విశాల భారతి:** సంక్రాంతి పండక్కి ఊరికి వెళ్లేవాళ్లు పోలీసులకు సమాచారం ఇవ్వగలరని ధర్పల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపారు. ఇంట్లో ఉన్న విలువైన బంగారు నగలు, డబ్బులు, బ్యాంకు లాకరులో పెట్టుకోవాలని లేదా నమ్మకమైన వ్యక్తుల దగ్గర పెట్టి వెళ్లాలని, వీలైతే సీసీ కెమెరాలు బిగించుకోవాలని అన్నారు. అలాగే పోలీసులకు, ఇంటి పక్కల వాళ్లకి సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఎవరి మిదైన అనుమానం వస్తే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.



## సార్.. ఎన్ని సీట్లు ఇస్తారు?

- చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ
- సీట్ల సర్దుబాటుపై చర్చ?
- వ్యతిరేక ఓటు చీలనివ్వనన్న పవన్

**విశాలభారతి,ఆంధ్ర ప్రదేశ్:** తెలుగుదేశం అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. సంక్రాంతి సందర్భంగా పవన్‌ను ఉండవల్లిలోని నివాసానికి చంద్రబాబు ఆహ్వానించారు. తెదేపాజనసేన సీట్ల సర్దుబాటు, ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పన తదితర అంశాలపై ఇరువురు ఓ స్పష్టతకు రానున్నట్టు సమాచారం. తెదేపా, జనసేనలో వైకాపా నేతల చేరికలు, వారికి సీట్ల కేటాయింపుపైనా చర్చించనున్నట్టు తెలుస్తోంది. నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్ ఈ భేటీలో పాల్గొన్నారు. ఆదివారం మందడంలో నిర్వహించే సంక్రాంతి భోగి మంటల కార్యక్రమంలో ఇద్దరు నేతలు కలిసి పాల్గొననున్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక జీవోల ప్రతులను ఆ మంటల్లో వేయనున్నారు.

## "మకర సంక్రమణం మానవ జీవనం"



ప్రతి మనిషిలోనూ నూతన ఉత్సాహాన్నిచ్చే పండుగే సంక్రాంతి.ఈ పండుగను మనం ముచ్చటగా మూడురోజులు జరుపుకుంటాం.సంక్రాంతి పండుగను పెద్ద పండుగ అని పిలుస్తారు . అల్లుల్లు, కోడళ్ల, మనవరాళ్లు,మనవళ్లతో ఇళ్లన్నీ కలకలలాడుతూ నిజంగానే సంక్రాంతి శోభను తీసుకువస్తాయి.మూడు రోజుల్లో మొదటి ఈ భోగి,రెండవ రోజు సంక్రాంతి మూడవ రోజు కనుమ.

"సంక్రాంతి"అంటే ఏమిటి?"

సూర్యుడు ఒక రాశి నుండి మరొక రాశిలోకి ప్రవేశించడాన్ని"సంక్రమణం, లేదా సంక్రాంతి "అంటారు ఆ విధంగా సూర్యుడు ప్రతినెల ఒక రాశి నుంచి మరొక రాశిలోకి సంక్రమిస్తూనే ఉంటారు.అయితే సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించిన రోజును"మకర సంక్రాంతి గా"పిలుస్తాం.ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకుంటాం.ఈరోజుకు ఉన్న మరో విశిష్టత ఏమంటే ఈరోజుతో దక్షిణాయనం ముగిసి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది.

ఉత్తరాయణ పుణ్యకాలంకు చాలా ప్రాముఖ్యత కలదు, ఎంతో పుణ్యకాలంగా భావిస్తారు హిందువులు.ఈరోజు ఎవరైనా మరణిస్తే వారు నేరుగా స్వర్గానికి వెళ్తారని కూడా మనవారు విశ్వసిస్తారు.

మహాభారతంలో కురుక్షేత్ర సంగ్రామంలో భీష్ముడు నేలకూలినా కానీ ఉత్తరాయణ పుణ్యకాలం కోసం ఆయన తన ప్రాణాలను నిలుపుకొని ఆరోజు స్వేచ్ఛా మరణాన్ని పొంది స్వర్గస్తుడైనాడు.

స్త్రీలు సంక్రాంతి నాడు ఉదయాత్పూర్వమే లేచి ముంగిట్లో ముగ్గులతో హడావుడితో ఉంటారు.ముగ్గులను గొబ్బెమ్మలతో అలంకరిస్తారు.

ఇంటి ముందర హరిదాసుల హరి నామస్మరణతో, గంగిరెద్దుల విన్యాసములతో , మనలను రంజింప జేస్తారు, రైతులకు పంట చేతికి వచ్చి గాదెల్లో ధాన్యం నిండుతుంది. ఆవిధంగా ప్రతి ఒక్కరూ సంతృప్తిగా, సంతోషముగా జరుపుకునే పండుగ సంక్రాంతి అందువలన హిందువులు సంక్రాంతి పండుగను తమ సంస్కృతికి పట్టుగొమ్మగా భావిస్తారు.

గుండి శ్రీనివాస్ శర్మ ధర్మపురి..



## అమెరికాలో మంచు తుఫాను.. 2000 విమానాలు రద్దు

**నేషనల్ డెస్క్ విశాల భారతి:** అమెరికాను శీతాకాల పెను తుఫాను భయపెడుతోంది. మిడ్ వెస్ట్, దక్షిణ ప్రాంతాల్లో...తూర్పు భాగంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చలిగాలుల వలన 150 మంది మిలియన్ల మందికి పైగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. లేక్ సుపీరియర్, లేక్ మిషిగాన్, లేక్ హురాన్, లేక్ ఎరియే, లేక ఒటారియో ప్రాంతాల్లో దాదాపు 2,50,000 ఇళ్ళల్లో కరెంట్ లేదు. ఇల్లినాయస్‌లోనూ ఇదే పరిస్థితి ఉంది. మంచు తుఫాను వల్ల అర అడుగు మేర మంచు పేరుకుపోయింది. జనాలు బయటకు వచ్చే పరిస్థితులు లేవు. రవాణా సౌకర్యాలు కూడా తగ్గిపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. ఇక ఈ మంచు తుఫాను వలన విమానాలుకూడా ఆలస్యంగా నడుస్తున్నాయి. రెండు వేల నాలుగు వందల విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా మరో రెండు వేల విమానాలు రద్దు అయ్యాయి. దీంతో విమానాశ్రయాల్లో జనాలు పడిగాపులు కాస్తున్నారు. షికాగో ఎయిర్ పోర్ట్ ఓహారే లో 40శాతం విమానాల ల్యాండింగ్, టేకాఫ్‌ను రద్దు చేసినట్టు అధికారులు వెల్లడించారు. 36 శాతం విమానాలు ఎయిర్‌పోర్టుకు రావాల్సి ఉండగా.. ఇక చికాగో మిడ్‌వేస్ట్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక్కడికి రావాల్సిన 60 శాతం విమానాలు రద్దు అయ్యాయి. డెన్వర్ ఎయిర్‌పోర్టు, మిల్వాకీ మిచెల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులతో పాటు.. పలు విమానాశ్రయాల్లో పెద్ద సంఖ్యలో విమానాలు రద్దు అయినట్లు ఆయా ఎయిర్‌పోర్టుల అధికారులు తెలిపారు. ఇక '737 మ్యాక్స్ 9 విమానాల' ల్యాండింగ్‌లో ఇబ్బంది ఉండటంతో.. పెద్ద సంఖ్యలో విమానాలు క్యాన్సిల్ కావడానికి కారణమంటున్నారు. తూర్పు, మిడ్ వెస్ట్‌లో పరిస్థితి ఇలా ఉండగా అమెరికా దక్షిణ ప్రాంతంలో టోర్నడోలు విజృంభిస్తాయని అక్కడి వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.